సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 31 జనవరి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 100
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘ మాసం విదియ సా.4.18, ధనిష్ఠ ఉ.8.09, వర్జ్యం మ.3.02 నుంచి 4.34 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.47 నుంచి 9.31 వరకు తిరిగి మ.12.26 నుంచి 1.10 వరకు

## ఊబకాయంపై యుద్ధం

- ఫిట్ ఇండియా నినాదం
- ఉత్తరాఖండ్‌లో పర్యటించిన ప్రధాని
- ఫిట్‌నెస్‌పై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని మోడీ పిలుపు



దేశంలో ఊబకాయంతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. ఉత్తరాఖండ్లో పర్యటించిన ఆయన.. దేశంలో ఊబకాయం సమస్య వేగంగా పెరుగుతోందని.. నమోదైన గణాంకాలే చెబుతున్నాయని చెప్పారు. ఫిట్నెస్‌పై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఊబకాయంతో మధుమేహం, గుండె జబ్బులు వంటి వ్యాధుల ప్రమాదం పొంచి ఉందన్నారు. ఫిట్ ఇండియా ఉద్యమం ద్వారా దేశంలోని నేటి యువత ఫిట్నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన పెంపొందించుకుంటున్నారని.. అది తనను ఎంతగానో సంతృప్తినిస్తోందని ప్రధానమంత్రి తెలిపారు.

వివరాలు-6లో

## బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ బిల్లు..

- అఖిలపక్షానికి జాబితా ఇచ్చిన కేంద్రం
- ఇప్పటికే వక్ఫ్ సవరణ బిల్లు కు : జేపీసీ ఆమోదం



6 లో

## నోబెల్ శాంతి బహుమతి రేసులో ఎలాన్ మస్క్..!

ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి- 2025 రేసులో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు యూరోపియన్ పార్లమెంట్ సభ్యుడు బ్రాంక్ గ్రిమ్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ నోబెల్ శాంతి బహుమతి అభ్యర్థిత్వానికి ఎంపికయ్యారు.




వివరాలు-6లో

## ఏపీలో భారీ పెట్టుబడులు

**15 ప్రాజెక్టులు రూ. 44,776 కోట్లు, 19,580 ఉద్యోగాలు**

- మూడు నెలల్లో అర్ఎస్ఎల్లార్ మిట్టల్ స్టీల్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- పెట్టుబడులు త్వరితగతిన గ్రాంట్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలి
- దావోస్‌లో ఆసక్తి చూపిన డిపి వరల్డ్, ఏపీ ముల్లర్ మార్స్క వంటి సంస్థలతో సంప్రదింపులు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




2 లో

## లాభాల్లో మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 226 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 86 పాయింట్లు చొప్పున లాభం**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు కాసేపు ఒత్తిడికి లోనయ్యాయి. ఆ తర్వాత ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించిన సూచీలు చివరకు లాభాల్లో ముగిశాయి.

వివరాలు-5లో



సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## ఎకో టూరిజంపై ప్రత్యేక దృష్టి

- ఫిబ్రవరి 10 లోగా సమగ్ర పర్యాటక విధానం రూపొందించాలి
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యాటకులను ఆకర్షించాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సమగ్ర పర్యాటక విధానాన్ని ఫిబ్రవరి 10వ తేదీలోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలు, అభయారణ్యాలు, ఆలయాల ప్రాతిపదిక చేసుకొని పాలసీని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.



3 లో

## ఏపీలో మన మిత్ర




2 లో

- ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సప్ గవర్నెన్స్
- ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే నెపంతో
- మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు
- పాదయాత్ర హామీని నిలబెట్టుకున్న లోకేష్

మన మిత్ర ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా మన మిత్ర పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది.

## సబ్సిడీతో టెర్రస్.. గార్డెన్‌లను ప్రమోట్

- ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే గ్రీనరీ అవసరం
- ఎంత స్థలం ఉంటే అన్ని మొక్కలు పెంచాలి
- హార్టీకల్చర్‌కు ప్రభుత్వ ప్రోత్సహం
- 17వ గ్రాండ్ నర్సరీమేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల



3 లో

## అంతా ఇంతే!




ఢిల్లీ ఎన్నికల్లో మనకే ఓట్లు పడేలా బడ్జెట్ ఉంటుందా సార్

## తెలంగాణలో ఉధృతం అవుతున్న బీసీ ఉద్యమం

- అన్ని వర్గాలు ఏకమై నినదిస్తున్న బీసీలు
- మేధావులను కదిలిస్తున్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం
- వరంగల్ వేదికగా ఫిబ్రవరి 2న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భారీ బహిరంగ సభ
- ఈడబ్ల్యూఎస్‌ను ప్రశ్నిస్తూనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్
- దేశంలోని బీసీ నేతలకు ఆహ్వానం
- మరో తెలంగాణ తలపించే విధంగా ఉద్యమం
- సైకిల్ యాత్రతో బీసీలను జిల్లాలలో చైతన్య పరుస్తున్న బత్తుల సిద్దేశ్వర పటేల్, పర్వత సతీష్
- బీసీ ఉద్యమానికి మేము సైతం అంటున్న ఎంబీసీలు
- ఎంబీసీల సమావేశాలతో చైతన్యం తెస్తున్న బంగారు నరసింహ సాగర్
- మన ఆలోచన వేదిక ద్వారా సమాలోచనలు



7 లో

## ఉపాధి హామీ కూలీల దుర్మరణం బాధాకరం




3 లో

సిద్దిపేట జిల్లాలో రాళ్ల పెళ్ళలు కూలి దుర్మరణం చెందడం బాధాకరమని రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు.సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు ఉపాధి హామీ కూలీలు మృతి చెందడం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలు యథాతథం

- ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం
- స్పష్టత నిచ్చిన ప్రభుత్వం



2 లో

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ తొలి ఏడాది పరీక్షల రద్దు అంశం పైన స్పష్టత ఇచ్చింది. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించా లని ప్రభుత్వం నిర్ణయించింది. సిలబస్ మార్పు.. పరీక్షల నిర్వహణ పైన ప్రజాభిప్రాయ సేకరణ చేసిన ప్రభుత్వం ఈ మేరకు తుది నిర్ణయం తీసుకుంది. దీంతో, ఇంటర్ పరీక్షల పైన కొనసాగుతున్న సస్పెన్స్ కు తెర పడింది. యథాతథం ఏపీలో ఇంటర్ తొలి ఏడాది పరీక్షలు యధాతథంగా జరగనున్నాయి.

సూర్య
విజయవాడ
శుక్రవారం
31 జనవరి 2025





# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు యథాతథం

● ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం
● స్పష్టత నిచ్చిన ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ తొలి ఏడాది పరీక్షల రద్దు అంశం పైన స్పష్టత ఇచ్చింది. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించా లని ప్రభుత్వం నిర్ణయించింది. సిలబస్ మార్పు.. పరీక్షల నిర్వహణ పైన ప్రజాభిప్రాయ సేకరణ చేసిన ప్రభుత్వం ఈ మేరకు తుది నిర్ణయం తీసుకుంది. దీంతో, ఇంటర్ పరీక్షల పైన కొనసాగు తున్న సస్పెన్స్ కు తెర పడింది. యథాతథం ఏపీలో ఇంటర్ తొలి ఏడాది పరీక్షలు యథాతథంగా జరగనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం తేల్చి చెప్పింది.

ఇంటర్ విద్య సిలబస్ లో మార్పులు.. పరీక్షల సంస్కరణల పైన ఇంటర్ అధికారులు అభిప్రాయ సేకరణ చేసారు. జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ) సిలబస్ అమలు, పరీక్షల నిర్వహణ, అంతర్గత మార్కుల విధానం పైన సూచనలు, సలహాలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో, మెజార్టీ అభిప్రాయం మేరకు ఇంటర్ ఫస్టియర్ విద్యార్థుల కు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.పరీక్షల నిర్వహణ కోసం అనేక సూచనలు ప్రభుత్వానికి అందాయి. సిలబస్ పై క్లారిటీ పరీక్షల నిర్వహణ లేకపోతే విద్యార్థులు దృష్టిపెట్టరని, తద్వారా సబ్జెట్ పైన అవగాహనా సామర్థ్యా లు తగ్గిపోతాయనే అభిప్రాయం వ్యక్తం అయింది. అదే విధంగా అంతర్గత మార్కుల విధానం పైన పలు సూచనలు వచ్చాయి. దీంతో అంతర్గత మార్కుల విధానం ప్రతిపాదనలను విరమించు కుంది. ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తూ ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నారు. గణితంలో ఏ, బీ పేపర్లు ఉండవని... రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇస్తారని అధికారులు వెల్లడించారు. కీలక నిర్ణయాలు అదే విధంగా వృక్ష, జంతు శాస్త్రాలు కలిపి జీవశాస్త్రంగా ఒకే పేపర్ గా ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. రెండు భాష సబ్జెక్టుల్లో ఇంగ్లిష్ తప్పనిసరిగా ఉంటుంది. మరో భాష సబ్జెక్టును విద్యార్థులు ఐచ్ఛికంగా ఎంపిక చేసుకొనేలా నిర్ణయించారు.

# 15 ప్రాజెక్టులు రూ. 44,776 కోట్ల పెట్టుబడులు

## ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ 3వ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు


● ఈ పెట్టుబడుల ద్వారా 19,580 ఉద్యోగాల కల్పన
● మూడు నెలల్లో అర్ఎస్ఎల్లార్ మిట్టల్ స్టీల్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన ● పెట్టుబడులు త్వరితగతిన గ్రౌంట్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలి ● దావోస్‌లో ఆసక్తి చూపిన డిపి వరల్డ్, ఏపీ ముల్లర్ మార్స్క్ వంటి సంస్థలతో సంప్రదింపులు జరపాలి ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి, జనవరి 30 : రాష్ట్రంలో పెట్టుబడులపై కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మూడో సమావేశంలో 15 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. దీంతో ఎస్ఐపిబీ ఇప్పటివరకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల విలువ రూ. 3 లక్షల కోట్లు దాటాయి. వీటితో పాటు అర్సెల్లార్ మిట్టల్, ఎన్టిపిసి, హెచ్పిసిఎల్, బిపిసిఎల్ వంటి సంస్థలు పెట్టుబడులకు ఇప్పటికే లైన్క్లియర్ అయ్యింది. రూ. 1.36 లక్షల కోట్లతో ఏర్పాటయ్యే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమకు, రూ. 96,000 కోట్లతో ఏర్పాటయ్యే బిపిసిఎల్ వంటి ప్రాజెక్టులకు మరో మూడు నెలల్లో శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు అన్ని అనుమతులు పూర్తి చేసి ప్రాజెక్టులను గ్రౌండ్ చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

**7 నెలల్లో మూడుసార్లు ఎస్ఐపిబి సమావేశం :** రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 7 నెలల కాలంలో తీసుకువచ్చిన పాలసీలు, అందిస్తున్న సహకారంతో పెట్టుబడుల రాక ఆశాజనకంగా సాగుతోంది. మొదటి ఎస్ఐపిబి సమావేశంలో రూ. 83,987 కోట్లు, రెండో ఎస్ఐపిబిలో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రోజు జరిగిన మూడవ ఎస్ఐపిబి సమావేశంలో మరో రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. నేడు ఆమోదం పొందిన 15 ప్రాజెక్టుల ద్వారా రూ. 19,580 మందికి ఉపాధి లభిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు రూ. 3,10,925 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 3,12,576 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

**ప్రాజెక్టుల పురోగతిపైనా సమీక్ష :** పెట్టుబడులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సిఎం సమావేశంలో అధికారులకు సూచించారు. రూ.10 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టే ప్రతి ప్రాజెక్టు పురోగతిని తప్పనిసరిగా ట్రాకింగ్ చేయాలని సిఎం ఆదేశించారు. గత రెండు ఎస్ఐపిబి సమావేశాల్లో ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల పురోగతి పైనా ఈ రోజు చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతరం చర్చలు జరుపుతూ సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సిఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్రస్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష జరపాలని ప్రధాన కార్యదర్శికి సిఎం సూచించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థలు, జాతీయ-అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అన్నారు. దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపించిన దుబాయ్కు చెందిన డిపి వరల్డ్, డెన్మార్క్కు చెందిన ఎపి ముల్లర్-మార్స్క్ వంటి సంస్థలతో సంప్రదింపులు జరిపి, సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలన్నారు. పర్యాటక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని... ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించాలని చెప్పారు.



**తాజా పెట్టుబడుల వివరాలు :** ఎస్ఐపిబి మూడో సమావేశంలో ఆమోదం తెలిపిన 15 ప్రాజెక్టులు.. పునరుత్పాదక విద్యుత్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రానున్నాయి.

**నవయుగ ఇంజినీరింగ్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా గుజ్జిలిలో 1,500 మెగావాట్లతో, చిత్తంవలసలో 800 మెగావాట్ల ప్రాజెక్టును నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ రూ. 14,328 కోట్లతో ఏర్పాటు చేస్తోంది. 3,450 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**మేఘా ఇంజినీరింగ్ :** అన్నమయ్య జిల్లాలో కొమ్మూరులో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ. 10,300 కోట్లతో 3,000 మందికి ఉపాధి కలిగేలా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును నెలకొల్పనుంది.

**యాస్పరి :** అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 118.80 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు యాస్పరి రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆసక్తి కనబరించింది. ఈ ప్రాజెక్టు రాకతో 150 మందికి ఉపాధి లభిస్తుంది.

**అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ :** అనంతపురంలో 178.20 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 972.23 కోట్లతో 225 మందికి ఉపాధి కలిగించేలా ఏర్పాటు చేయనుంది.

**కడప రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ :** శ్రీసత్య సాయి జిల్లాలో కడప రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,163.11 కోట్లతో 300 మందికి ఉపాధి కలిగేలా 231 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు నెలకొల్పనుంది.

**ఎకోరెన్ ఎనర్జీ ఇండియా :** అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ 201.30 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టును రూ. 1,651 కోట్లతో నిర్మించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 255 మందికి ఉపాధి కలుగుతుంది.

**అయానా పవర్ :** ఎకోరెన్ లిమిటెడ్ నుంచి అయానా రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 4,435 కోట్లతో కర్నూలు జిల్లాలో పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. 498.30 మెగావాట్ల సామర్థ్యంతో నెలకొల్పే ఈ పవర్ ప్లాంటుతో 630 మందికి ఉపాధి దక్కనుంది.

**ఆంపిన్ ఎనర్జీ :** ఎకోరెన్ లిమిటెడ్ నుంచి ఆంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు, నంద్యాలలో రూ. 3,142 కోట్లతో 350 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పవన-సౌర విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పనుంది. 1,200 మందికి ఉపాధి కలుగుతుంది.

**ఎస్ఏఈఎల్ :** ఒకొక్కటి 300 మెగావాట్ల సామర్థ్యంతో మొత్తం 600 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఎస్ఏఈఎల్ సోలార్ ఏర్పాటు చేస్తోంది. రూ. 3,456 కోట్లతో 2,070 మందికి ఉపాధి కలిగేలా అనంతపురం, కడప, నంద్యాలలో ఈ ప్లాంట్లను నెలకొల్పనుంది.

**టాటా పవర్ :** అనంతపురంలో 400 మెగావాట్ల సామర్థ్యంతో రూ. 2,000 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పనుంది. ఈ కేంద్రం ద్వారా 1,380 మందికి ఉపాధి లభిస్తుంది.

**ఎన్ఎస్ఎల్ రెన్యూవబుల్ సీపీపీ :** ఎకోరెన్ నుంచి ఎన్ఎస్ఎల్ రెన్యూవబుల్ సీపీపీ ప్రైవేట్ లిమిటెడ్ 50 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విండ్, సోలార్ హైబ్రిడ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. దీనికి రూ. 567 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. 170 మందికి ఉపాధి కలుగుతుంది.

**కోరమండల్ :** కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ రూ. 1,539 కోట్లతో కాకినాడ జిల్లాలో తమ ఫెర్టిలైజర్ ప్లాంటును విస్తరించేందుకు పెట్టుబడులు పెట్టేందుకు తాజాగా ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్లాంటు ఏర్పాటు ద్వారా 750 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి.

**అలెప్, ఈఎంసీ కొప్పర్తి :** కోడూరులో 6 వేల మందికి ఉపాధి కల్పించేలా రూ.305 కోట్లతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలెప్) ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టనుంది. అలాగే ఈఎంసీ కొప్పర్తి కడప జిల్లాలో కూడా ఇదే రంగంలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న సంస్థల్ని సమన్వయం చేసుకుంటూ, త్వరితగతిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా చేసేందుకు కన్వీనర్ను నియమించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జిల్లాలో కలెక్టర్ స్థాయి నుంచి రాష్ట్రంలో పైస్థాయి అధికారుల వరకు త్వరగా అనుమతులు వచ్చేలా, క్షేత్రస్థాయిలో తలెత్తే అవరోధాలను అధిగమించేలా కన్వీనర్కు బాధ్యత అప్పగించాలని అన్నారు.

# సీఎం బాబుతో మెటా టీం భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మెటా ఇండియా ఉపాధ్యక్షురాలు సంధ్య దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గ్, మెటా స్ట్రాటజిక్ ప్రొగ్రామ్స్‌పార్టనర్షిప్స్ దివ్య కెమనీ వధేరా ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్తో కలిసి సమావేశమయ్యారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు గురువారం ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

# జాతిపితకు లోకేష్ నివాళి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానని మంత్రి లోకేష్ అన్నారు. అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మాగాంధీ. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారు. భారతదేశంపై చెరగని ముద్ర వేశారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దామని చెప్పారు.

# అందరికీ ఇళ్లకు మార్గదర్శకాలు


● గ్రామీణ ప్రాంతాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాలు
● ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం అధికారుల కమిటీ
● రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల హామీల అమలు దిశగా కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'అందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. అందరికి ఇళ్లు ప్రాతిపదికన కేటాయించిన స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడించారు. 10 ఏళ్ల కాలపరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులను కల్పించేలా ఈ కన్వేయన్స్ డీడ్ ఉంటుందని స్పష్టం చేశారు.రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాలని సిసోడియా తెలిపారు. జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటి పట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉందని తెలిపారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్నకుటుంబాలకు మాత్రమే ఉచిత ఇంటి స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. లబ్ధిదారుకు ఏపీలో ఎక్కడా నివాస స్థలం, లేదా సొంత ఇల్లు ఉండకూడదని నిబంధనల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఏ గృహ నిర్మాణ పథకంలోని లబ్ధిదారులు దీనికి అర్హులు కాదని తెలిపింది.సమన్వయం కోసం అధికారుల కమిటీ నియమించినట్లు సిసోడియా తెలిపారు. దీంతో పాటు వివిధ అర్హతా నిబంధనల్ని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసారు. రెవెన్యూ శాఖ మంత్రి చైర్మన్గా, పురపాలక, హౌసింగ్ మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు సభ్యులుగా ఏర్పాటైన కమిటీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం కూడా అధికారుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

# అరకులో చలి పండుగ కార్యక్రమం

● మూడు రోజుల నిర్వహణకు ఏర్పాట్లు ● నేటి నుంచి ప్రారంభం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో పర్యాటక రంగాన్ని కొత్తపుంతలు తొక్కించేందుకు వీలుగా ప్రభుత్వం కొత్త టూరిజం పాలసీని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా పర్యాటక ప్రాంతాల్లో పండుగలు నిర్వహిస్తోంది. ఇదే క్రమంలో ప్రముఖ పర్యాటక ప్రాంతం అరకులోనూ చలి పండుగ నిర్వహించేందుకు సిద్ధమైంది. మూడు రోజుల పాటు జరిగే అరకు చలి పండుగ రేవు (శుక్రవారం) ప్రారంభం కానుంది. ఇందులో పర్యాటకుల కోసం పలు ఆకర్షణీయమైన కార్యక్రమాలను, పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. అరకు లోయలోని ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్స్ లో ఈ చలి పండుగను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందులో తొలి రోజు అయిన రేవు ఉదయం 7.30 నుంచి 10.30 వరకూ పద్మాపురం గార్డెన్ నుంచి కార్యక్రమ ప్రధాన వేదికైన డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ వరకూ అరకు మారథాన్ పరుగు నిర్వహిస్తారు. 11 గంటలకు పద్మాపురం గార్డెన్స్ లో ఫ్లవర్ షో, 12 గంటలకు అరకు ట్రైబల్ మ్యూజియంలో పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఫుడ్ స్టాల్స్ ప్రారంభం అవుతాయి. మధ్యాహ్నం 3 గంటలకు పద్మాపురం గార్డెన్స్ నుంచి డిగ్రీ కాలేజ్ వరకూ కార్నివాల్ పరేడ్ ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు సాంస్కృతి కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఇందులో సంప్రదాయ గిరిజన నృత్యాలు ఉంటాయి.అనంతరం ఎల్లుండి అంటే ఫిబ్రవరి ఒకటో తేదీన బొర్రా గుహల నుంచి అరకు డిగ్రీ కాలేజ్ వరకూ సైక్లింగ్ ఈవెంట్ ఉంటుంది. అరకు ఎంపీడీవో ఆఫీసు వద్ద 11 గంటలకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తారు. 12 గంటలకు డిగ్రీ కాలేజ్‌లో అరకు బొకే ఇనాగరేషన్ ఉంటుంది. అనంతరం వాటి అమ్మకాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 2 గంటలకు అరకు కాఫీ హౌస్ లో కాఫీ పరిచయం ఉంటుంది. అక్కడే 3 గంటల నుంచి 4 గంటల వరకూ వక్తలు కాఫీ ప్రత్యేకతపై మాట్లాడ తారు. సాయంత్రం 5 గంటలకు తిరిగి ఫ్యాషన్ షో, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. తిరిగి ఫిబ్రవరి 2న ఆదివారం ఉదయం 7 గంటలకు అరకు సుంకమెట్ట కాఫీ తోటల నుంచి అరకు ట్రెక్ ఉంటుంది. ఉదయం 10 గంటల నుంచి అరకులో వాల్ పెయింటింగ్, 11 గంటలకు ముగ్గుల పోటీ ఉంటుంది. 12 గంటలకు ట్రైబల్ మ్యూజి యంలో ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్య క్రమాలు, సాంస్కృతి కార్యక్రమాలు, లేజర్ షో కూడా ఉంటాయి. అలాగే ఈ మూడు రోజు ల పాటు అరకులో హెలికాప్టర్ రైడ్ పర్యాటకుల కోసం అందుబాటులో ఉంచుతున్నారు.

# ఇక ఏపీలో మన మిత్ర

● ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సప్ గవర్నెన్స్ ● ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే నెపంతో
● మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు ● పాదయాత్ర హామీని నిలబెట్టుకున్న నారా లోకేష్



ఉండవల్లి: మన మిత్ర ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా మన మిత్ర పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సప్ నెంబర్ 9552300009 ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది, ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే మన మిత్ర ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది.

**ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సప్ గవర్నెన్స్**

యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా అని పదేపదే నన్ను అడిగారు. గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టిడిపి అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60శాత మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయం లోనే అనుకున్నా. దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్ప డం జరిగింది. ఎంవోయూ జరిగిన మూడు నెల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నాం.


**మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు**

వాట్సప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలుచేస్తాం. ప్రపంచంలోనే వాట్సప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు.మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. మన మిత్ర వాట్సప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. మన మిత్ర ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని చెప్పారు.వాట్సప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కే.దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆట స్థలం కబ్జాకు అధికారుల సహకారం

● కబ్జాదారులు, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ గ్రీవెన్స్ లో పవన్ కుమార్ ఫిర్యాదు
● విచారించి న్యాయం జరిగేలా చూస్తామని నేతలు హామి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భూ సమస్యలతో పాటు పలు సమస్యలపై వచ్చిన అర్జీదారుల నుండి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చైర్మన్ గండి బాబ్జిలు వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం టీడీపీ ఎన్నారై వింగ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురి పేదలకు ఆర్థిక సాయాన్ని నేతలు వారి చేతుల మీదుగా అందజేశారు. కడప జిల్లా సిద్దవటానికి చెందిన పవన్ కుమార్ గ్రీవెన్స్ లో నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. 50 సంవత్సరాలకు పైగా యువతకు ఆట స్థలంగా ఉన్న భూమిని అధికారులే అక్రమంగా నకిలీ డాక్యుమెంట్లతో కబ్జాదారులకు కట్టబెట్టారని.. ఈ అక్రమానికి పాల్పడిన అధికారి ప్రస్తుతం డిప్యూటీ తాహసీల్దారుగా ఉన్నారని.. దీనిపై ఉన్నతాధికారులు విచారించి వారిపై చర్యలు తీసుకొని భూమిని కబ్జా నుండి విడిపించాలని కోరాడు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం లోని 85 నిట్టూర్ చెరువుకు గండికోట నుండి చెపట్టిన ఎత్తిపోతల పథకం పనులు 50% జరిగి ఆగిపోయినవని మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి త్వరగా సాగు నీరు అందించేలా చూడాలని జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు చల్లా చంద్రశేఖర్ నాయుడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం నందిగం గ్రామానికి చెందిన బొల్లేపల్లి శివప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ.. తాను వికలాంగుడినని తనకు ఉండటానికి ఇల్లు లేదని.. దయ చేసి తనకు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. తాను మున్సిపాలిటికి డబ్బులు కట్టి మున్సిపల్ స్థలంలో చెరకు రసం మిషన్, టిఫిన్ బండి పెట్టుకుని అమ్ముకుంటుంటే పక్కన గంపలు అమ్ముకునే వారు తమపై దాడికి వచ్చారని.. తాను ఒంటరి మహిళలనని అధికారులు స్పందించి తమపై దాడికి వచ్చిన వారిమీద చర్యలు తీసుకొని తమ వ్యాపారానికి ఇబ్బంది లేకుండా చూడాలని గుంటూరు జిల్లా తెనాలికి చెందిన పొన్నూరు మల్లిక గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా కౌతాళం మండలం కంబిలనూరు గ్రామానికి చెందిన ఉప్పుల పాటి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని వెబ్ ల్యాండ్ లో పెట్టి అధాకారులు మళ్లీ రిజెక్ట్ చేశారని... తమ వద్ద అన్ని ఆధారలు ఉన్నా ఆన్ లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని.. తమ భూ సమస్యను పరిష్కరించాలని గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన చెరుకూరి భూపెందర్ రావు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. తమ స్వాధీనంలో ఉన్న భూమిని ఆన్ లైన్ చేసి పాస్ బుక్ ఇవ్వమంటే అధికారులు తిప్పించుకుంటున్నారని.. ఎన్నిసార్లు ఆఫీసు చుట్టూ తిరిగినా పనిచేయడంలేదని.. దయ చేసి తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరాడు. అనంతపురం జిల్లా నార్పల మండలానికి చెందిన కె. శ్రీనివాసుల నాయుడు విజ్ఞప్తి చేస్తూ.. ఎన్ని సార్లు అర్జీలు పెట్టుకున్న తన పొలానికి కరెంట్ సప్లై ఇవ్వకపోవడంతో తన ఐదెకరాల దానిమ్మతోట నీరులేక నిలువునా ఎండిపోతుందని.. దయ చేసి అధికారులు స్పందించి వెంటనే కరెంట్ సప్లై ఇస్తే తన పంట నిలబడుతుందని.. లేదంటే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని.. నేతలకు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి వాపోయాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం చిన్నరమణయ్య పేటకు చెందిన పలువురు బాధితులు విజ్ఞప్తి చేస్తూ.. పోలవరం ఎడమ కాలువకోసం తమ భూమిని తీసుకొని తమకు పరిహారం ఇవ్వలేదని.. దయ చేసి తమకు పరిహారం వచ్చేలా చూడాలని మడకం చంద్రరావు దొర తదితరులు విజ్ఞప్తి చేశారు. వివిధ సమస్యలతో ఆర్థిక సాయం కోసం గతంలో అర్జీలు పెట్టుకున్న అభ్యర్థులకు టీడీపీ ఎన్నారై వింగ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నారైలు అందించిన సాయాన్ని నేతలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ అశోక్ బాబు చేతుల మీదుగా దాదాపు 11 మంది పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగదును స్వీకరించిన వారు టీడీపీ పార్టీ చేసిన మేలును మరిచిపోలేమని నేతలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి స్వామి దేవస్థానంలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 1 వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆలయ ఈవో పురేంద్ర కుమార్, అర్చకులు మంత్రిని సెక్రటేరియట్ లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆలయ అర్చకులు మంత్రికి వేదాశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను, ఆహ్వానపత్రికను అందించారు.

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ధ్వజారోహణం, మహా పుర్ణాహుతి, సహస్ర కలశాభిషేకం, జోగులాంబ బాలబ్రహ్మేశ్వర్ స్వామి కళ్యాణోత్సవం, మహాశివరాత్రిని పురస్కరించుకుని కళ్యాణోత్సవం, రథోత్సవం, అశ్వవాహన సేవ, అవభృదోత్సవాలను నిర్వహించనున్నట్లు ఈవో పురేంద్ర కుమార్ మంత్రికి వివరించారు. వరుస ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయాలని మంత్రి సురేఖ ఈవోను ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి లోటు రాకూడదని మంత్రి ఆదేశించారు. దేదీప్యమానంగా బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి, ఆలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## ఎకో టూరిజంపై
# ప్రత్యేక దృష్టి సారించాలి



- ఫిబ్రవరి 10 లోగా సమగ్ర పర్యాటక విధానం రూపొందించాలి..
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యాటకులను ఆకర్షించాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సమగ్ర పర్యాటక విధానాన్ని ఫిబ్రవరి 10వ తేదీలోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలు, అభయారణ్యాలు, ఆలయాల ప్రాతిపదిక చేసుకొని పాలసీని రూపొందించాలని సీఎం సూచించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర పర్యాటక విధానంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. దేశీయంగా వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న పర్యాటక పాలసీలతో పాటు అంతర్జాతీయంగా ప్రముఖమైన పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ పర్యాటక పాలసీ రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణకు దేశీయ పర్యాటకులనే కాకుండా అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలన్నారు. పర్యాటక రంగంలో బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సీ) పెట్టుబడులను ఆకర్షించేలా పాలసీ ఉండాలని సీఎం తెలిపారు. ఎంఎన్‌సీలు పెట్టుబడులు పెట్టినప్పుడు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వసతులు ఏర్పడతాయని.. అప్పుడు పర్యాటకుల ఆకర్షణ సులవవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కవ్వాల్, ఆమ్రాబాద్ పులుల అభయారణ్యాలను సఫారీ టూరిజానికి అనువుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమ్మక్క-సారక్క, రామప్ప దేవాలయం, లక్నవరాలను సర్క్యూట్‌గా తీర్చిదిద్దాలని, నాగార్జున సాగర్, శ్రీశైలం బ్యాక్ వాటర్‌ల్లో కేరళ తరహాలో బోటు హౌస్‌ల ద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో బౌద్ధ పర్యాటక ప్రదేశాలను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. సమ్మక్క-సారక్క జాతరకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు సమీపంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సింగపూర్ వంటి దేశాలు తక్కువ ప్రదేశంలో వైవిధ్యమైన ప్రణాళికలతో పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్, సంజీవయ్య పార్క్, ఇందిరా పార్క్‌లను కలుపుతూ స్కైవాక్, సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. అనంతగిరితో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వసతులు మెరుగుపర్చాలని సూచించారు. పరిశ్రమలు, ఇతర రంగాల నుంచి వచ్చే ఆదాయమే కాకుండా పర్యాటక రంగం నుంచి వచ్చే ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల
# దుర్మరణం బాధాకరం

- గోవర్ధనగిరి ఘటనపై మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సిద్దిపేట జిల్లాలో రాళ్ల పెళ్ళలు కూలి దుర్మరణం చెందడం బాధాకరమని రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు..సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు ఉపాధి హామీ కూలీలు మృతి చెందడం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన వార్త తెలిసిన వెంటనే జిల్లా డీఆర్డీఓ ను ఘటన స్థలానికి పంపించారు. జరిగిన ప్రమాదం పై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడిన సీతక్క వివరాలు తెప్పించుకున్నారు. ప్రమాదం జరిగే అవకాశం ఉన్న ఆ ప్రాంతంలో పనులు చేయొద్దని జిల్లా అధికారులు వారం రోజుల క్రితమే హెచ్చరించినా పనులు కొనసాగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. ఘటనపై శాఖ అధికారులతో సమగ్ర విచారణకు ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన మరో ఇద్దరికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. మరణించిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు.

## సబ్సిడీతో టెర్రస్..
# గార్డెన్‌ల ప్రమోట్



- ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే గ్రీనరీ అవసరం
- ఎంత స్థలం ఉంటే అన్ని మొక్కలు పెంచాలి
- హార్టీకల్చర్‌కు ప్రభుత్వ ప్రోత్సాహం
- 17వ గ్రాండ్ నర్సరీమేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పట్ట ప్రాంతాల్లో ప్రజలు చెట్లు పెంచుకునేలా సబ్సిడీ అందిస్తూ ఈ ఏడాది నుంచీ టెర్రస్ గార్డెన్లను ప్రమోట్ చేస్తున్నామనీ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం నెక్లెస్రోడ్ పీపుల్స్ ప్లాజాలో 17వ గ్రాండ్ నర్సరీమేళా పేరుతో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా హార్టీకల్చర్ షోను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..హార్టీకల్చర్ డిపార్ట్?మెంట్? ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలో పెద్ద ఎత్తున రూఫ్ గార్డెన్స్ ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ప్రజలు ఏమాత్రం ఖాళీ స్థలం ఉన్నా కూరగాయలతో పాటు పచ్చదనంగా ఉండేలా మొక్కలు పెంచాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంత ప్రజలు ఉదయం నుంచి ఉద్యోగాలు చేసి ట్రెస్ కు గురై సాయంత్రం ఇంటికి వెళ్ళి టెర్రస్ పై కూర్చుంటే ఆహ్లాదంగా గడిపేలా గార్డెన్ యేర్పాటు చేసుకోవాలి. ఎంత స్థలం ఉంటే అన్ని మొక్కలు పెంచుకొని పచ్చదనాన్ని పెంపొందించడం పట్టణ ప్రజలకు ఎక్కువ ఉపయోగమని చెప్పారు. మానవ జీవితానికి, మనుగడకు పచ్చదనం కావాలనీ, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మొక్కలు పెంచడం అనివార్యం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎలా అయితే వ్యవసాయ క్షేత్రాలు ఉంటాయో అలాగే పట్టణ ప్రాంత ప్రజలు వీలయినంత ఎక్కువగా గ్రీనరీ పెంచు కోవాలన్నారు. వ్యవసాయం చేసుకునే వారికి ఏ జబ్బులు రావు, తిని కూర్చునే వారికే అన్ని జబ్బులు వస్తున్నాయి. పొల్యూషన్? నుంచి ఉపశమనం పొందడానికి రూఫ్ గార్డెన్, వర్టికల్ గార్డెన్స్ ఇలా ఇంటినిండా మొక్కలు పెంచుకోవాలనే ప్రజల ఆకాంక్షను చూస్తున్నామన్నారు. నర్సరీ ప్రేమికుల కోసం దేశ, విదేశాల నుంచి అరుదైన మొక్కలు, విత్తనాలు తీసుకువచ్చి ఒక వేదికగా నర్సరీ మేళాలో అందించడం అభినందనీయమని అన్నారు. నర్సరీమేళా ఇంచార్జ్ ఖాలీద్? అహ్మద్? మాట్లాడుతూ నర్సరీ మేళాలో దేశ విదేశాల నుంచి 150స్టాల్?లలో అందమైన పూలమొక్కలు తక్కువ ధరతో పాటు లక్షల రూపాయల ఖరీదైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కిచెన్ గార్డెన్, ఆర్నమెంటల్ ప్లాంట్స్, మెడిసినల్ ప్లాంట్స్, చెట్లను పెంచడానికి కావాల్సిన మెటీరియల్ ను ప్రమోట్ చేసే విధంగా ఎగ్జిబిట్ చేయడం జరిగిందని వివిధ రాష్ట్రాల నుంచి ఎగ్జిబిట్స్ వచ్చాయని వివరించారు.ఈ కార్యక్రమంలో హార్టీకల్చర్? ఆఫీసర్? బాబు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి సమావేశాలు అడ్డుకోవడం
# రాజ్యాంగ విరుద్ధం

- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం శ్రద్ధతో పని చేస్తుందని బీసీ సంక్షేమ రవాణా శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిపక్షాలు బడ్జెట్ సమావేశంలో అడ్డుకునే విషయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. అవిశ్వాసం పెట్టుకునే హక్కు అందరికీ ఉంది.. అవిశ్వాసం ఎదుర్కోవడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, బడ్జెట్ అడ్డుకోవడం అంటే హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకున్నట్టేనన్నారు. బడ్జెట్ సమావేశాలు అడ్డుకోవడం పై బిఆర్ఎస్ నాయకత్వం జవాబు చెప్పాలి. హైదరాబాద్ లో గత 10 ఏళ్లుగా తెలంగాణ ఏర్పడిన తరువాత జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంది కాబట్టి దానిని నిరోధించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో లేని అభివృద్ధి హైదరాబాద్ నగరంలో ఇప్పుడు జరుగుతుంటే ఈర్ష్యగా ఉందా అని ప్రశ్నించారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ సముచితం

: ఎంపీ ఈటల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 30 ఏళ్లుగా మాదిగ జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తూ సమాజంలో నెలకొన్న అసమానతనం రూపుమాపడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసిన కృషి ఎంతో గొప్పదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూరక్తాన్ని చెమటగా మార్చి దేశానికి అన్నంపెట్టే ప్రజలకు అండగా ఉన్న జాతి, తన శక్తినంతా ధారపోసిన జాతి.. సంపద సృష్టించి అన్నిటికీ దూరమైన జాతి అణచివేతకు గురైన జాతి మాదిగ జాతి అని అన్నారు. ఆ జాతిని పైకి తీసుకురావాలని కృతనిశ్చయంతో నమ్ముకున్న జాతిని, నమ్ముకున్న ఆశయాన్ని గమ్యాన్ని ముద్దాడే ముద్దాడే వరకు.. ఎన్ని నిర్బంధాలు పెట్టినా వెరవని వ్యక్తి మందకృష్ణ మాదిగ. ఆ క్రమంలోనే భారత ప్రధాని నరేంద్ర మోదీ మన్ననలు పొందారని గుర్తు చేశారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అందుకున్నారు. జాతి గౌరవం ఐక్యత నిలబెట్టారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జాతికోసం సుదీర్ఘంగా నెల్సన్ మండేలా కొట్లాడారు. ఇక్కడ మందకృష్ణ అణగారిన బిడ్డల గొంతుకయ్యారు. జాతి గౌరవం నిలబెట్టారు. ఆయన జాతికే గర్వకారణం అని ఎంపీ ఈటల రాజేందర్ కొనియాడారు.

# కాంగ్రెస్ మోసానికి పరాకాష్ట

- పథకాల అమలులో ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం
- హామీల అమలు చేయలేకపోతున్నామని కాంగ్రెస్ నేతలే చెప్పడం విడ్డూరం
- రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ పథకాలు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వారి మోసం చేసేతనానికి నిదర్శనమని బిజెపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చెందిదని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ గారు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నామని కాంగ్రెస్ నేతలే స్వయంగా ఒప్పుకోవడం, రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనానికి, అసమర్థతకు ప్రత్యక్ష నిదర్శనమని ఎద్దేవా చేశారు. మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గార్లు బహిరంగంగానే అంగీకరించడం.. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోందన్నారు. కాంగ్రెస్ మోసానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని డాక్టర్ కె. లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణలోనే కాదు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లలోనూ కాంగ్రెస్ మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీలంటే దగా, మోసమని ప్రజలు గ్రహించి హర్యానాలో ప్రజలు కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాతపెట్టారు.. మహారాష్ట్రలో కాంగ్రెస్ ను ముంచేశారు.. ఇప్పుడు ఢిల్లీలో దిక్కులేకుండా పోయేలా, డిపాజిట్లు గల్లంతయ్యేలా తీర్పు ఇవ్వబోతున్నారంటూ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి రాగానే తుంగలో తొక్కిందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఫైరయ్యారు. తెలంగాణలో రిటైర్ట్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటూ బిల్లులను చెల్లించకుండా పెండింగులో పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగులకు జీపీఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్ బిల్లులు చెల్లించడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టు నోటీసులను కూడా పట్టించుకోకుండా బేఖాతరు చేస్తోందని మండిపడ్డారు.

ప్రభుత్వ అసమర్థత వల్ల విశ్రాంత ఉద్యోగులు తమ బిల్లుల కోసం తిప్పలపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో 317 జీవోను తీసుకువచ్చి టీచర్లను గోసపెట్టిందని.. దానికి వ్యతిరేకంగా ఉద్యోగుల తరపున కొట్లాడింది భారతీయ జనతా పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్రేకులు వేయకపోతే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించి బుద్ధిచెప్పకుంటే ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులను మరిన్ని తిప్పలు పెడుతుందని ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణలో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం, నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కోసం బిజెపి ప్రజల గొంతుగా నిలబడి హక్కులను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని డాక్టర్ కె.లక్ష్మణ్ కోరారు. రాహుల్ గాంధీ స్వయంగా అశోక్ నగర్ కు వచ్చి బీఆర్ఎస్ మోసాన్ని ఎండగడుతూ.. తమను నమ్మి ఓటేస్తే సంవత్సరంలోగా 2 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చారు.ఇప్పుడు రాహుల్ గాంధీ జాడ లేకుండా పోయారు.

తెలంగాణలో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం, నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కోసం బిజెపి మీ అందరి గొంతుగా నిలబడి హక్కులను సాధిస్తుంది. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరుతున్నాం..కరీనంగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ని, కరీనంగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గారిని, నల్లగొండ-వరంగల్-ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- స్వంత స్థలం లేని నిరుపేదలకు ఇళ్లను ఎలా కేటాయిస్తారు
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందజేయాలి అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో ఇల్లు లేని పేదలు 1లక్ష 90వేల దరఖాస్తులు వస్తే నియోజక వర్గం నుండి సుమారు 70 వెలకు పైగా దరఖాస్తులు వస్తె కేవలం 3500 ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. అర్హులను ఎలా గుర్తిస్తారు, దానికి సంబంధించిన పూర్తి ప్రణాళికను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది, రేషన్ కార్డు జారీలపై కూడా స్పష్టత ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భయంకర రోజులు

- కాంగ్రెస్ దుష్పరిపాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి
- కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర,
- అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు
- తెలంగాణ దుస్థితిపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేళ్లు వెనక్కివెళ్లే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని విరుచుకుపడ్డారు. అబద్ధం అద్దం ముందు నలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ అన్నారని గుర్తు చేసన ఎమ్మెల్సీ కవిత. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నించారు.

చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. గతంలో తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర అని విరుచుకుపడ్డారు. ఇటీవల గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని చెప్పారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని, సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దీదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారని వివరించారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉందని అనుమానం వ్యక్తం చేశారు. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని, ఈ వైఖరి సరికాదని సూచించారు. గతంలో కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారని, కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన వాటినే అటూ ఇటూ మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చెశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడం లేదని ఎండగట్టారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారని, న్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని వివరించారు.

# గద్దర్ వ్యక్తి కాదు.. సమూహ శక్తి

- ఆయన్ను విమర్శిస్తే సహించం
- టీయూజేఏసీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. బుధవారం చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాటాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేద్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలని చూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు.

బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాడు. ఆయన ఏ పోరాటాలూ చేయలేదని ఎవరి బతుకులు కూడా మార్చలేదని ఆయనకు ఉన్న అర్హత ఒక్క నోటి దూల మాత్రమేనని కేంద్రప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు గంటి చంద్రుడు, జగన్, చంద్రన్నప్రసాద్, సురేషబాబు, రాజయ్య, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

**గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం...**

గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం అని వెంకటేశ్వరయూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో బుధవారం ఎందరో మహానుభావుల మధురస్మృతుల పరంపరలో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు. మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రేమ తత్వం ఆయనలో ఉందన్నారు. తాను అనంతపురంలో కళాశాలలో ఉపన్యాసకుడిగా ఉన్న సమయంలో గద్దర్ రచనలను పాఠ్యాంశాలుగా బోధించానని గుర్తుచేశారు.

అధ్యక్షత వహించిన జనార్దనమూర్తి మాట్లాడుతూ గద్దర్ గానసభకు పలుమార్లు వచ్చారని ఆయన పాటలో ఉత్తేజం పాటలో ఆప్యాయత వ్యక్తం అవుతాయన్నారు. కాంగ్రెస్ నేత ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ హృదయాన్ని తాకేలా గద్దర్ పాటరాస్తారని పాడుతారన్నారు. సంఘసేవకులు భవానిశ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేష్, రామ్‌రెడ్డి మాట్లాడుతూ గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వబోమని ప్రకటిండాన్ని ఖండిస్తూ మాట్లాడారు.

Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **07.02.2025,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 14.02.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 4వ 3342 3, మార్వారి వీధి, 1వ అంతస్తు, మదనపల్లి-అన్నమయ్య(జిల్లా)-517325 (అన్నమయ్య జిల్లా)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- బి.కొత్తకోట(AP)(2144)- MAL- 21319, MSL- 34665, 37625, 38753, 38942, MHL- 3047, MLM- 576, 994, బి.కొత్తకోట - రంగసముద్రం రోడ్(5075)- MAL- 2741, MSL- 5085, 5505, 5523, 5872, 5873, MHL- 2064, 2205, MLM- 464, కలికిరి(AP)(3755)- MAL- 15360, MSL- 28749, MHL- 3593, 3594, SRS- 481, నందలూరు -(AP)(5262)- MAL- 188, 192, MSL- 158, 318, MHL- 131, 247, 258, 341, 388, MLM- 47, MPL- 12, ఓబులవారిపల్లె(AP)(5069)- MHL- 723, HDL- 40, పీలేరు(1586)- MAL- 14086, MHL- 3071, కోడూరు(AP)(1832)- MAL- 9178, MHL- 3712, రాజంపేట(AP)(1663)- MHL- 2063, రాయచోటి 2(4222)- MSL- 21686, 21815, MHL- 4206, రాయచోటి(AP)(2320)- MLM- 852, LMS- 185, T. సుండుపల్లి(AP)(3532)- MSL- 25770,

**2వ వేలం తేదీ : 13.02.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం 7-30, త్రిచనూర్ రోడ్, ఎదురుగా: టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఆఫీస్, పద్మావతీపురం, తిరుపతి,-తిరుపతి(జిల్లా)-517501 (తిరుపతి జిల్లా)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- చంద్రగిరి(AP)(3557)- MML- 1010, MHL- 1242, MLM- 214, పాకాల(AP)(2647)- BVS- 220, పిచతుర్(AP)(4214)- MAL- 5051, MHL- 2087, రేణిగుంట(AP)(2539)- MSL- 13851, శ్రీఖలహస్తి - పానగల్(3420)- MSL- 8841, 9306, 9459, 9741, MHL- 1046, MLM- 53, 124, తిరుపతి-బైరాగి పట్టెడ(4387)- MSL- 18778, 19094, MHL- 1608, 3743, తిరుపతి-కొర్లగుంట(3192)- MSL- 18206, తిరుపతి-వివి మహల్ రోడ్(4361)- MSL- 12054, తిరుపతి - రేణిగుంట రోడ్ (5095)- MLM- 108, తిరుపతి-పద్మావతిపురం(1646)- MHL- 1634, వరదయ్యపాలెం(AP)(4843)- MAL- 1235, 1237, MSL- 3130, 3157, 3166, MHL- 2023,

**2వ వేలం తేదీ : 14.02.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No.8-796, హై స్కూల్ రోడ్, శ్రీ లక్ష్మి విష్ణు భవన్ రోడ్ దగ్గర-చిత్తూరు(జిల్లా)-517001 (చిత్తూరు జిల్లా)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- చిత్తూరు-(3462)- MSL- 20211, 20340, చిత్తూరు(0543)- MLM- 374, కార్వేటి నగర్(AP)(3740)- MAL- 3287, కుప్పమ్-కొత్త బైపాస్ రోడ్డు(5041)- MSL- 5051, కుప్పమ్(AP)(1578)- MSL- 65439, 66005, 66537, MHL- 3830, నగరి(AP)(1922)- MLM- 361, పలమనేరు-(3810)- MAL- 11969, MLM- 292, పలమనేరు(1116)- MHL- 3028, పుంగనూరు-(4035)- MSL- 26718, 26837, 26848,


**2వ వేలం తేదీ : 13.02.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం.4/487, నాగరాజు పేట, కోటిరెడ్డి వీధి, పాత బస్టాండ్-Ysr కడప(జిల్లా)-516001 (Ysr కడప జిల్లా)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కడప-(3568)- MHL- 2001, 2002, కడప-కృష్ణ సర్కిల్(2507)- MLM- 510, కడప(AP)(1572)- MHL- 3684, మైదుకూరు(AP)(2322)- MHL- 3681, పోరుమామిళ్ళ(AP)(3188)- MPL- 269, ప్రొద్దటూరు-గాంధీ రోడ్డు(4307)- MSL- 15353, MPL- 152, పులివెందుల-పార్నపల్లి రోడ్(5055)- MLM- 239, MPL- 51, పులివెందుల(AP)(1992)- SRS- 424, వేంపల్లి(AP)(5007)- MAL- 2109, 2113, యఱ్ఱగుంట్ల(AP)(4070)- MHL- 4503, 5156, MLM- 551,

గమనిక:- వేలం వేసే తేదీ (07.02.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : తిరుపతి
Date : 30.01.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62




ఈ మధ్య కాలంలో ఆల్కహాలు త్రాగే వారు ఫ్యాటీ లివర్,లివర్ సిర్రోసిస్ వంటి ప్రాణాంతకర వ్యాధుల బారినపడుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం.ముఖ్యంగా మద్యపానం మితిమీరి సేవించే వారికి వారి కాలేయం అత్యంత త్వరితగతిన దెబ్బతినడం ఖాయం.దీనినే లివర్ సిర్రోసిస్ అని అంటారు.దీని బారిన పడిన వారిని కాపాడటం కష్టం అని,కొన్ని సార్లు కాలేయ మార్పిడి సైతం చేయాల్సి వస్తుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ నిపుణులు సెలవిస్తుండటం ఎంతైనా ఆలోచిం చాల్సిన విషయం.అంతేకాదు మద్యపానానికి బానిస అయిన వారికి శరీరంలో కొవ్వు శాతం పెరిగి గుండె జబ్బులకు దారితీయడం,అధిక రక్తపోటుకు గురి చేయడం,నాడీ మండల వ్యాధుల బారినపడటం,నరాలు కండరాలు పటుత్వాన్ని కోల్పోయి చివరకు లివర్, పాంక్రియాస్ క్యాన్సర్ లకు దారితీస్తుందని ఇటీవల పలు అధ్యయాలు,సర్వేలు తెలియజేయడాన్ని బట్టి మానవాళికి ఈ మద్యపానం మూలాన ఎంతటి నష్టం వాటిల్లుతున్నదో ఇట్టే ఊహించవచ్చు. అదేవిధంగా అదేపనిగా నిరంతరం ఓక వేళా పాళా లేకుండా మద్యం సేవించడం మూలాన అది మెదడుపై,గుండె పై తీవ్ర ప్రభావం చూపడమే కాదు,దీనివల్ల మానవాళి రోడ్డు ప్రమాదాల బారిన పడటం అధికమవ్వడం, క్రమంగా ఈ సమాజం నుంచి దూరమవ్వడం వంటి దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో మత్తు అలవాటును వదులుకొకపోతే మాత్రం మద్యపాన ప్రియుల బ్రతుకులు అదోగతిపాలే,వారు

## రోగాలను కొనితెచ్చుకుంటున్న దారుణ పరిస్థితి!

చేజేతులారా తమ ఆనారోగ్యాన్ని కొనితెచ్చుకోవడంతో పాటు వారు తమ శరీరాన్ని అత్యంత వేగవంతంగా గుల్ల చేసుకోవడమే తప్ప మరేమి కాదు.ఇంకా చెప్పుకుంటూపోతే మద్యం ప్రియులు అడ్డు అదుపు లేకుండా మద్యాన్ని మంచి నీళ్ల లాగా త్రాగుకుంటూ పోతే మాత్రం వారి ప్రోటీన్ లెవెల్స్ తక్కువ అయి విపరీత అలసటకు గురి కావడం,వారి శరీరంతో పాటు కాళ్లలో వాపు వచ్చి,పొత్తి కడుపులో ద్రవాలు పేరుకుపోవడం,కొన్ని సార్లు రక్తంతో కూడిన వాంతి అవ్వడం,మలం కూడా నల్లటి రంగులో రావడం,వారి కళ్ళు మాత్రం ముదురు పచ్చరంగులోకి మారి చివరకు అది వారి ప్రాణ నష్టానికి సైతం దారితీసే పరిస్థితులు ఎక్కువగా కన్పిస్తున్న నేపథ్యంలో మద్యపాన ప్రియులు చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే బదులు ముందుగానే ఆకులు పట్టుకొని మద్యానికి గుడ్ బై చెప్పకపోతే మాత్రం ఇక వారి ప్రాణాలను కాపాడటం డాక్టర్లు కాదు కదా సాక్ష్యాత్తు వారిని పుట్టించిన సర్వేశ్వరుడికి కూడా చేతకాదు అనే అమూల్యమైన విషయాన్ని మద్యపానప్రియులు అందరూ గుర్తుపెట్టుకొని నడుచుకోవాలి.

ఏదిఏమైన మద్యపానం సేవించడం అనేది మన పాలిట ఒక పెనుభూతం,శాపం అని వీలయినంత త్వరగా గ్రహించి మద్యపాన ప్రియులు ఈ తాగుడు అనే వినాశకర అలవాటును ఆమడ దూరంలో ఉంచగలిగితే వారి ఆరోగ్యం పది కాలాల పాటు వర్ధిల్లుతుంది.లేకపోతే అనవసరంగా హాస్పిటల్స్ బారిన పడి అటు ఆర్ధికంగా, ఇటు ఆరోగ్యపరంగా నష్టపోవడంతో పాటు వారి ఆరోగ్యాన్ని చేజేతులారా పాడుచేసుకొని వారి ప్రాణాల మీదకు తెచ్చుకోనే వారిగా నిలవడం ఏ మేరకు సబబో ఒక్కసారి మద్యపాన ప్రియులు వివేకంతో అలోచించి డాక్టర్ల సలహాలను విడతల వారిగా పాటించి మద్యపానం అనే దురలవాటుకు స్వస్తి చెబితే అటు వారి జీవితాలు బాగుపడటం తో పాటు,ఇటు వారిని నమ్ముకున్న కుటుంబసభ్యులను సైతం రక్షించిన వారవుతారు.ఏమైనా ఇంతగా మానవాళి జీవితాలతో ఆడుకుంటూ వారి విలువైన జీవితాలను సర్వనాశనం చేస్తున్న ఈ మద్యపానానికి చరమ గీతం పాడదాం,మన విలువైన జీవితాలను సుఖ సంతోషాలమయం చేసుకుందాం.మద్యపానం అనే దురలవాటుకు పాతరేద్దాం! మన బ్రతుకులను ఉద్దరించుకుందాం!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# కరీంనగర్ మీదే అన్ని పార్టీల దృష్టి

■ ఉద్యమ సమయంలో ఉత్తర తెలంగాణలో కీలక భూమిక కరీంనగర్ దే ■ మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ■ 2019లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు ■ అధికారంలోకి వచ్చాక కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికలో టిఆర్ఎస్ ఓటమి ■ త్వరలో జరగబోయే కరీంనగర్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ లపై అందరి దృష్టి ■ ఇప్పటికే అభ్యర్థులు ప్రకటించిన భారతీయ జనతా పార్టీ ■ ప్రెస్టేజ్ గా తీసుకున్న అధికార కాంగ్రెస్ ■ పార్టీ అభ్యర్థి ప్రకటన పై బిఆర్ ఎస్ లో కొనసాగుతున్న డైలామా

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

మలి విడత తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన కరీంనగర్ గడ్డపై ప్రధాన రాజకీయ పార్టీలో దృష్టిపడింది. వచ్చేనెల లో కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రకటించగా అధికార కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటనపై కసరత్తు చేస్తుంది.

మరోవైపు కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన వై అశోక్ కుమార్ ను ప్రకటించింది. మలి విడత తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ అధినేత పార్లమెంట్ సభ్యునిగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి పోటీ చేసి రెండు లక్షల ఆధిక్యంతో గెలుపొందారు. అప్పటి నుండి ఉద్యమ ప్రస్థానం మలుపు తిరిగి ఏ ఎన్నిక వచ్చిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ హాయంలోనే కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి దివంగత ఆర్ సత్యనారాయణ గెలుపొందారు. ఉద్యమ ప్రస్థానంలో భాగంగా ఆయన ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవిని 9 నెలలకే రాజీనామా చేశారు. ఆ తదుపరి జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీగా నారదాసు లక్ష్మణ రావు పోటీ చేసి గెలుపొందారు. ఆ తదుపరి టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు స్వామి గౌడ్ సైతం పోటీ చేసి గెలుపొందారు. ఆయన మండలి చైర్మన్ గా పనిచేశారు. టిఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ గౌడ్ ను బరిలోకి దింపగా ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. అయితే అధికారంలో ఉన్న సమయంలోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిపించుకోలేకపోయాం ప్రస్తుతం అధికారంలో కూడా లేకపోవడం వల్ల బిఆర్ఎస్ ఇంకా అభ్యర్థి ఖరారుపై ఎలాంటి క్లారిటీ ఇవ్వడం లేదు. ఇక అధికార కాంగ్రెస్ సైతం ఎట్టి పరిస్థితుల్లోనైనా కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోవాలని యోచిస్తోంది. ఇక భారతీయ జనతా పార్టీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించడం ఆ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి గెలుపు తమదేనన్న ధీమాలో ఉన్నారు. మరోవైపు స్వతంత్రంగా పోటీ చేసే అభ్యర్థికి మద్దతు ప్రకటించాలన్న యోచన లో ఉద్యమ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 27వ తేదీన జరగబోయే మూడు ఎంఎల్సీ సీట్ల ఎన్నికలో కరీంనగర్ సీటు చాలా కీలకమైపోయింది. అన్నీపార్టీల దృష్టి ఇపుడు కరీంనగర్ సీటును గెలుచుకోవటంపైనే ఉన్నది. ఫిబ్రవరి 27వ తేదీన మూడు ఎంఎల్సీ నియోజకవర్గాలకు ఎన్నిక జరగబోతోంది. ఇందులో ఒక గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఉండగా రెండు టీచర్ ఎంఎల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. గ్రాడ్యుయేట్ నియోజకవర్గం పరిధిలో కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాలున్నాయి. అలాగే రెండు ఉపాధ్యాయ ఎంఎల్సీ నియోజకవర్గాల్లో ఒకటి కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ అయితే రెండో సీటు పరిధిలోకి నల్గొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాలొస్తాయి. అంటే కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోనే ఒక గ్రాడ్యుయేట్ మరో టీచర్ ఎంఎల్సీ సీటుకు ఎన్నికలు జరగబోతున్నాయి. నల్గొండ-ఖమ్మం-వరంగల్ జిల్లా టీచర్ ఎంఎల్సీ ఎన్నిక కన్నా కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికలే ఎందుకింత ప్రాధాన్యత సంతరించుకున్నట్లు ? ఎందుకంటే మూడు పార్టీ ల్లోని అగ్రనేతలు, కీలకనేతలంతా కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల్లోనే ఉన్నారు కాబట్టి. పై మూడుసీట్లలో పోటీకి బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించేసింది. ముగ్గురు అభ్యర్థు లను తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాంపల్లి లోని పార్టీ ఆఫీసులో ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలందరికీ పరిచయం చేశారు. అభ్యర్థులతో పాటు జిల్లాల్లో ప్రచారంచేయాల్సిన నేతలజాబితాలు, షెడ్యూల్ ను కూడా కిషన్ రెడ్డి రెడీచేస్తున్నారు. ఇదేసమయంలో కాంగ్రెస్ ముగ్గురుఅభ్యర్థులను అధికారికంగా ప్రకటించకపోయినా జాబితా అయితే రెడీ అయిపోయింది. రేవంత్ ఆమోదంతో జాబితాను ఏఐసీసీకి పంపి ఢిల్లీలో ప్రకటించేందుకు రంగం సిద్ధమైంది. ఎన్నికల్లో నేతలమధ్య పోటీ ఎక్కువగా ఉ ఒదికాబట్టి అభ్యర్థుల ప్రకటనలో ఆలస్యమైంది.

ఇక, బీఆర్ఎస్ విషయంచూస్తే అసలు పోటీకి ఆసక్తే లేనట్లుంది. అభ్యర్థులు కాదు చివరకు ఆశావహులపైన కూడా పార్టీఆఫీసులో చర్చలు జరగలేదు. పోటీచేయాలా ? వద్దా ? అనే విషయంలో కూడా కేసీఆర్ నేతలతో సమీక్షించలేదు. పార్టీవర్గాల సమాచారం అయితే మూడుసీట్లలోను పోటీకి కేసీఆర్ ఇష్టపడటంలేదు. గెలుపు అవకాశాలు తక్కువగా ఉండటంతో పాటు ఒకవేళ గెలిచినా వెంటనే ఏదో కారణంతో కాంగ్రెస్ లోకి ఫిరాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అనుమానిస్తున్నారని తెలిసిందే. ఫైనల్ గా నేతల మధ్య సమన్వయం చేసుకోవటం కూడా కష్టమనే భావన కేసీఆర్ లో ఎక్కువగా ఉంది. అందుకనే పోటీచేసి ఓడిపోవటం కన్నా అసలు పోటీకే దూరంగా ఉండటం మేలన్నఆలోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమా చారం. మరీ తప్పదంటే ఎవరైనా గట్టి ఇండిపెండెంట్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించటం మేలని ఆలోచిస్తున్నారు. ఇది కూడా ఇష్టంలేకపోతే పోటీలో ఉన్న కాంగ్రెస్-బీజేపీ అభ్యర్థుల గెలుపోట ములను శాసించే అవకాశాలను కూడా చూస్తున్నట్లు పార్టీవర్గాల సమాచారం. మూడుపార్టీల్లోని అగ్రనేతలు, కీలకనేతలు కరీంనగర్- మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లోనే ఉంటున్న విషయం అందరికీ తెలిసిందే. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీష్ రావు మెదక్ జిల్లా నుండి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల శాసనసభ నుండి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు మెదక్ జిల్లా నుండి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే పార్టీలోని ఎంఎల్ఏల్లో 15 మంది ఈ ఎంఎల్సీ సీటులోని జిల్లాల్లోనే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సీనియర్ మంత్ దామోదర రాజనర్సింహ కాంగ్రెస్ కీలకనేత, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిది కూడా ఈ జిల్లానే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం ఈ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోకి వస్తారు.

ఇక కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ది కరీంనగర్ జిల్లానే. బండికి ఎంపీలు ధర్మపురి అర్వింద్, నగేష్, రఘునందనావుతో పాటు ఏడుగురు ఎంఎల్ఏలు గట్టిగా మద్దతివ్వాల్సిందే. అలాగే పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కూడా కరీంనగరే. ఇపుడు సిట్టింగ్ ఎంఎల్సీ టీ. జీవన్ రెడ్డిది (జగిత్యాల) కూడా ఇదే జిల్లా. మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధరబాబు, పొన్నంప్రభాకర్, ఎంపీ గడ్డం వంశీతో పాటు 20 మంది ఎంఎల్ఏలు పార్టీ గెలుపుకు కష్టపడాల్సిందే. బీజేపీని ఈ సీటులో గెలిపించుకోవటం బండికి ఎంత ముఖ్యమో, కాంగ్రెస్ ను గెలిపించుకోవటం పీసీసీ అధ్యక్షుడికీ అంతే కీలకం. బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తెలంగాణ అధ్యక్షపదవి రేసులో ఉన్నారు. కాబట్టి టీచర్, గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఎన్నికలో పార్టీ అభ్యర్థిగెలుపు ధర్మపురికి కీలకమైంది. ఇదేసమయంలో అధికారంలో ఉందికాబట్టి మంత్రులు, కాంగ్రెస్ ఎంఎల్ఏలు, సీనియర్ నేతలకు పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిందే. బీఆర్ఎస్ లో కీలక నేత, కేసీఆర్ కూతురు కమ్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత నిజామాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎంఎల్సీ ఎన్నికల్లో పోటీచేయకూడదని బీఆర్ఎస్ అధికారికంగా ప్రకటించలేదు.

అయితే పోటీ విషయమై అధినేత కేసీఆర్ ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాబట్టి నిజామాబాద్ జిల్లాలోని పార్టీ ఓట్లను కవిత ఏమి చేయబోతున్నారన్నది ఆసక్తిగా మారింది. పార్టీలోని వాతావరణం అయితే పోటీకి దూరంగా ఉంటుందనే అనిపిస్తోంది. చివరకు ఏమవుతుందో చూడాల్సిందే.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకి బ్రేకులు

■ చంద్రబాబు ప్రయత్నాలు ఫలిస్తున్నాయా? ■ ఇప్పటికే ఉపసమనం కోసం కేంద్రం ఆర్థిక ప్యాకేజీ ప్రకటన ■ ఆర్థిక ప్యాకేజీ తో ప్లాంటు ను కొంత మేరైనా కాపాడ వచ్చంటున్న అధికార కూటమి ■ కార్మికులు సైతం ప్లాంటును కాపాడే దిశగా కృషి చేయాలంటున్న కేంద్ర మంత్రి ■ కేంద్రం నిధులు విడుదల చేసి చేతులు దులుపుకుంటే సమస్య మళ్ళీ మొదటికే




**బి.వి.రమణ**
**94407 40015**

ఓవైపు కార్మికుల పోరాటంతో పాటు తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గిందనే అభిప్రాయాలు, విశ్లేషణలు వ్యక్తమవుతూ వచ్చాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీనే ఇందుకు బలమైన నిదర్శనమని చెప్పొచ్చు. అయితే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నుంచి ఆర్థిక ప్యాకేజీ ప్రకటన వరకు ఏం జరిగిందో ఇక్కడ చూద్దాం!

%2021 ఏడాది నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం తెరపైకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం వాటాను అమ్మేసేందుకు సిద్ధమైంది. అప్పట్నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్రంగా ఆందోళనలు, నిరసలు కొనసాగుతున్నాయి. ఓవైపు కార్మికులతో పాటు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కూడా తమవంతుగా పలు కార్యక్రమాలు నిర్వహించాయి. సందర్భాన్ని బట్టి కార్మికులకు ప్రత్యక్షంగానూ మద్దతు పలికాయి.

అనేక దశాబ్దాల పాటు లాభాలలో నడిచిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ క్రమంగా నష్టాల బాట పట్టి అప్పులలో మునిగిపోయింది. అలా ఎందుకు జరిగిందో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బాగా తెలుసు. వైజాగ్ స్టీల్ ప్లాంట్లో సుమారు 40,000 మందికి పైగా పనిచేస్తున్నారు. అంటే అన్ని వేల కుటుంబాలు దానిపై ఆధారపడి ఉన్నాయన్న మాట! కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దానిని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. కానీ ప్రైవేటీకరణకు సిద్దపడింది. అప్పుడు పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దానిని కాపాడేందుకు ముందు కు వచ్చారు కానీ ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పట్టించుకోలేదు. కానీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల అదృష్టం కొద్దీ ఏపీలో ప్రభుత్వం మారింది. కేంద్రంలో సిఎం చంద్రబాబు నాయుడుకి ప్రాధాన్యత పెరిగింది. ఆయన చొరవ తీసుకొని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకి బ్రేకులు వేయించగలిగారు.

ప్లాంట్ ఆర్థిక సమస్యల పరిష్కారానికి రూ. 11,440 కోట్లు నిధులు కూడా విడుదల చేయించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుంటే పట్టించుకోని వైసీపీ నేతలు, ఆనాడు తాము కేంద్రంపై ఒత్తిడి చేయడం వలననే ఆ ఆలోచన విరమించుకుంది తప్ప చంద్రబాబు నాయుడు చొరవ వలన కాదని క్రెడిట్ తమ పద్దులో రాసుకునే ప్రయత్నం చేశారు. నిజానికి వారు అధికారంలో ఉన్నప్పుడే చిత్తశుద్ధితో ప్రయత్నించి ప్రైవేటీకరణని అడ్డుకొని ఆ క్రెడిట్ తీసుకుంటే అందరూ హర్షించేవారు. కానీ ఈ ఇప్పుడు ఈ క్రెడిట్ కోసం వారు ప్రాకులాడటం చూస్తే వేరొకరికి పుట్టిన బిడ్డకి నేనే తండ్రినని చెప్పుకున్నట్లే అనిపిస్తుంది.

వైజాగ్ స్టీల్ ప్లాంట్కి రూ. 11,440 కోట్లు నిధులు విడుదల చేసి కేంద్రం చేతులు దులుపుకుంటే ఈ సమస్య మళ్ళీ మొదటికే వస్తుందని వేరే చెప్పక్కరలేదు. కనుక ఈ సమస్యకు శాశ్వితంగా పరిష్కరించేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, ఇద్దరు కేంద్ర మంత్రులు గట్టిగా కృషి చేస్తూనే ఉన్నారు. బహుశః వారి కృషి ఫలించన్నట్లుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి స్టీల్ ప్లాంట్ సమస్యలపై చర్చించడానికి గురువారం ఢిల్లీ నుంచి వైజాగ్ వచ్చారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్ ప్లాంట్లో అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశమవుతున్నారు. బహుశః ఈ సమావేశంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్యలన్నిటికీ పరిష్కారం లభించకపోయినా నష్టాల ఊబిలో నుంచి బయటపడేందుకు ఏమేమి చేయాలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్కి కూతవేటు దూరంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో రూ. 70,000 కోట్ల పెట్టుబడితో ఆర్సలర్-మిట్టల్ కంపెనీలు ప్రైవేట్ రంగంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి లాభసాటిగా నడిపించగలమని భావిస్తున్నప్పుడు, దశాబ్దాల అనుభవం ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఎందుకు నడిపించుకోలేము? అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తే తప్పకుండా కాపాడుకోవచ్చు.

**ప్రైవేటీకరణ నుంచి ప్యాకేజీ వరకు..! ముఖ్యమైన అంశాలు**

రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ లో విశాఖ స్టీల్ ప్లాంట్ ఒక భాగం. స్టీల్ ప్లాంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఉండదు. ఇది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై గత కొన్ని రోజులుగా తీవ్రమైన చర్చ జరుగుతోంది. ముఖ్యంగా 2021 నుంచి ప్రైవేటీకరణ అంశం బలంగా తెరపైకి వచ్చింది. నాటి నుంచి స్టీల్ ప్లాంట్ పై నీలినీడలు కొనసాగుతూనే ఉన్నాయి.

నష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను గట్టెక్కించాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని 2021 నుంచి ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. నేటి వరకు కూడా వీరి ఆందోళన కొనసాగుతూనే ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగే ప్రసక్తే లేదన్నట్లు ఆ తర్వాత పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రైవేటీకరణ దిశగా పలుమార్లు కీలక ప్రకటన కూడా వచ్చాయి.

ఓవైపు కార్మికుల పోరాటంతో పాటు మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రస్తుతం ఏపీలోని కూటమి ప్రభుత్వం%ొ% కేంద్రంతో చర్చలు జరుపుతూ వచ్చింది. స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక భరోసా ఇవ్వాలని కోరుతూ రాగా%ొ% తాజాగా భారీ ప్యాకేజీని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది.

ప్లాంట్ను పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించేందుకు రూ. 11,440 కోట్ల ప్యాకేజీపై కేంద్ర ప్రభుత్వం జనవరి 17, 2025వ తేదీన ప్రకటన చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ దీనికి ఆమోదం తెలిపిందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీలో డైరెక్ట్ ఈక్విటీ కింద రూ. 10,300 కోట్లు, షేర్ క్యాపిటల్ కింద రూ. 1,140 కోట్లు కేటాయించారు. ఇదే విషయాన్ని ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి తో పాటు అశ్విని వైష్ణవ్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ ఇది స్వల్ప ఊరట మాత్రమే అని అభిప్రాయపడుతున్నాయి. స్టీల్ ప్లాంట్ భారీగా అప్పుల్లో ఉందని ప్రస్తావిస్తున్నాయి. దీన్ని నుంచి బయటపడాలంటే స్టీల్ ప్లాంట్కు సొంత గనులు సమకూర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

స్టీల్ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడవాలంటే సొంత గనులు కేటాయించటమే ఏకైక మార్గమని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రైవేటీకరణ చర్యలపై వెనక్కి తగ్గుతున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా స్పష్టమైన ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

ప్రత్యేక ప్యాకేజీని కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం, బీజేపీ, జనసేన స్వాగతిస్తున్నాయి. తమ ప్రభుత్వ కృషి వల్లే ఈ ప్రకటన సాధ్యమైందని చెబుతున్నాయి.

# మహిళా క్రికెట్‌లో రాణిస్తున్న తెలంగాణ తేజం గొంగడి త్రిష



తెలంగాణ బిడ్డ, భారత కుడిచేతి వాటం స్టార్ ఓపెనింగ్ బ్యాటర్, 19 ఏళ్ల గొంగడి త్రిష జనవరి 28న కౌలాలంపూర్లోని బేయుమాస్ ఓవల్లో స్కాట్లాండ్ జట్టుతో జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్లో సెంచరీ సాధించి ఐసిసి మహిళల అండర్ 19 టి20 ప్రపంచ కప్లో సెంచరీ సాధించిన తొలి క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. 99 రన్స్ చేసి అజేయంగా ఉన్న ఈమె, స్కాట్లాండ్ స్పిన్నర్ మైసీ మసీరా వేసిన 18వ ఓవర్ చివరి బంతికి ఒక రన్ తీసి సెంచరీ చేసింది. 100 పరుగులు మైలురాయి చేరడానికి ఆమెకు 53 బంతులు అవసరం అయ్యాయి. మొత్తంగా త్రిష 59 బంతులలో 110 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. అందులో 13 ఫోర్లు మరియు 4 సిక్సర్లు ఉన్నాయంటే ఎంతటి ధాటిగా ఆడిందో మనం అర్థం చేసుకోవచ్చు. దీంతో భారతదేశం 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగులు చేయడంలో ముఖ్య భూమిక నిర్వహించింది.

మహిళల అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో తొలి సెంచరీ: మంగళవారం స్కాట్లాండ్తో జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్లో అత్యుత్తమ బ్యాటింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి కేవలం 53 బంతుల్లోనే అద్భుతమైన సెంచరీ సాధించి, ఐసీసీ మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ 2025లో తొలి సెంచరీ సాధించిన త్రిష గొంగడి చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. ఈ సెంచరీ మహిళల అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో తొలి సెంచరీగా కావడం విశేషం. అంతేకాదు, ఆమె సహచర క్రీడాకారిణి సానికా చల్కేతో కలిసి భారత్ జట్టు గౌరవప్రదమైన 208-1 స్కోరుకు చేరుకునేలా చేసింది. తొలుత టాస్ గెలిచిన స్కాట్లాండ్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా, ఓపెనర్లు కమలిని మరియు త్రిష గొంగడిలు స్కాట్లాండ్ బౌలర్లను వీర బాదుడు బాడి బౌండరీల దాడితో శుభా రం భం చేసారు. పవర్ప్లే ముగిసే సమయానికి భారత్ సున్నా వికెట్ల నష్టానికి 67 పరుగుల భారీ స్కోరు చేసి జట్టును పటిష్టమైన స్థితిలో నిలిపారు. పది ఓవర్లు పూర్తయ్యే సమయానికి, భారత్ వికెట్ నష్టపోకుండా స్కోరు బోర్డుపై 104 పరుగులు నమోదు చేసింది. ఆ తరువాత కొద్దిసేపటికే, భారత ఓపెనర్లు అద్భుతమైన 147 పరుగులు జోడించి అండర్-19 టీ20 ప్రపంచ కప్ 2025లో అత్యధిక భాగస్వామ్యం చేసిన క్రీడాకారిణులుగా రికార్డు సృష్టిం చారు. మరో పక్క జి. కమలినీ కూడా చక్కటి తోడ్పాటునం దించి అర్ధ సెంచరీ పూర్తి చేయడంతో, మ్యాచ్ పై భారత్ పూర్తి నియంత్రణ సాధించినట్లయ్యింది. కాగా 51 పరుగులు సాధించిన కమలిని 14వ ఓవర్ లో స్కాట్లాండ్ స్పిన్నర్ మైసీ మసీరా అవుట్ చేయగా, ఆ తరువాత బ్యాటింగ్ కు వచ్చిన సానికా చల్కే 29 పరుగులతో సత్తా చాటడంతో భారత జట్టు ప్రత్యర్థి స్కాట్లాండ్కు 209 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. 209 పరుగులతో భారత జట్టు ఈ టోర్నమెం ట్లో ఇప్పటివరకు అత్యధిక బ్యాటింగ్ స్కోరును నమోదు చేసింది.

**స్కాట్లాండ్ జట్టు:** 209 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన స్కాట్లాండ్ జట్టు ఓపెనర్లలో పిప్పా కెల్లీ శుభారంభం చేయడంతో పరిస్థితి కాస్త ఆశాజనకంగా కనిపించింది. ఓపెనర్ పిప్పా కెల్లీ షబ్నమ్ షకిల్ బౌలింగ్లో తొలి ఓవర్లో మూడు బౌండరీలు కొట్టింది. కానీ స్పిన్నర్ ఆయుషి శుక్లా తదుపరి ఓవర్లో కెల్లీని 12 పరుగులకు అవుట్ చేసి స్కాట్లాండ్ జట్టు బలమైన ఆరంభానికి వేగంగా ముగింపు పలికింది. బౌలింగ్ లో తమ నైపుణ్యం ప్రదర్శించిన భారత ఎడమచేతి వాటం స్పిన్నర్లు ఆయుషి శుక్లా 8 పరుగులకు 4 వికెట్లు మరియు వైష్ణవి శర్మ 5 పరుగులకు 3 వికెట్లు పడగొట్టడంతో, స్కాట్లాండ్ జట్టు ఛేజింగ్ చేయడంలో తడబడి పేకమేడలా కుప్పకూలింది. స్కాటిష్ బ్యాట్స్మెన్ పిప్పా కెల్లీ (12), ఎమ్మా వాల్సింగ్హామ్ (12), పిప్పా స్ప్రౌల్ (11), నయ్మా షేక్ (10) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. బ్యాట్ తో మెరుపులు మెరిపించిన త్రిష బౌలింగ్ లో కూడా తన సత్తా చాటి 6 పరుగులు ఇచ్చి చివరి మూడు వికెట్లను పడగొట్టడంతో, మొత్తం జట్టు 58 పరుగులకే ఆలౌట్ అయ్యింది.

**తెలంగాణ తేజం త్రిష:** త్రిష డిసెంబరు 15, 2005న భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణలో జన్మించింది. తండ్రి రాంరెడ్డి. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు, క్రికెట్ పై ఆసక్తి గల త్రిష మూడో తరగతి నుంచే క్రికెట్ లో మెళకువలు నేర్చుకోవడం ప్రారంభించింది. ఎనిమిదేళ్ళ వయసులోనే తన ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయి అండర్-16 జట్టుకు ప్రాతినిధ్యం వహించి "ఉమెన్ ఆఫ్ ద సిరీస్"గా ఎంపికైంది. 12 ఏళ్ల పసి ప్రాయంలోనే హైదరాబాద్ మహిళల జట్టుకు ఎంపికైన త్రిష, చిన్న వయసులోనే బీసీసీఐ 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డును కూడా గెలుచుకుంది. లెగ్ స్పిన్నర్ అయిన త్రిష, బ్యాటింగ్ లోనూ తన పవర్ హిట్టింగ్ తో రాణిస్తూ ఆల్ రౌండర్ గా పేరు సంపాదించింది. బౌలింగ్ లో అత్యధిక డాట్ బాల్స్ రికార్డును కూడా నెలకొల్పింది. 12 ఏళ్ళ వయసులో అండర్-19 జట్టుకు ఆడింది. జైపూర్ లో జరిగిన అండర్-19 మహిళల వన్డే ఛాలెంజర్ ట్రోఫీలో నవంబరు 2, 2021న ఇండియా-ఎ జట్టుతో జరిగిన మ్యాచ్లో ఓపెనర్గా 17 ఫోర్లతో 158 బంతుల్లో 112 పరుగులు చేసింది. ఇండియా-డి జట్టుతో జరిగిన మ్యాచ్లో 54 పరుగులు చేసింది. ఇండియా-డి జట్టుతో నవంబరు 7, 2021న జరిగిన ఫైనల్ మ్యాచ్లో 10 ఫోర్లు, 1సిక్సర్ తో 116 బంతుల్లో 78 పరుగులు చేసి నాటౌట్గా నిలిచింది. ఆ టోర్నీలో మొత్తంగా 260 పరుగులు (ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు) చేసి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్లో 10 ఓవర్ల బౌలింగ్ స్పెల్ లో మూడు మెయిడిన్ ఓవర్లు వేసి కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ పడగొట్టింది. 2021 మహిళల ప్రపంచ కప్ కోసం బీసీసీఐ అత్యుత్తమ క్రీడాకారిణిల ఎంపిక కోసం నిర్వహించిన ప్రత్యేక టోర్నీలో ఇండియా-బి జట్టుకు ప్రాతినిధ్యం వహించి, ప్రతి మ్యాచ్ లోనూ బౌలింగ్ మరియు బ్యాటింగ్ విభాగాలలో ప్రశంసనీయమైన గణాంకాలతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అండర్-19 వరల్డ్ కప్ మహిళల జట్టుకి ఎంపికయ్యింది. నవంబరు 29, 2022న ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్లో భాగంగా న్యూజిలాండ్ అండర్-19 జట్టుపై భారత అండర్-19 జట్టు ఘన విజయం సాధించడంలో త్రిష బ్యాటింగ్ లో 4 ఫోర్లు మరియు ఒక సిక్సర్ తో 36 పరుగులు మరియు బౌలింగ్ లో ఒక వికెట్ సాధించి కీలకపాత్ర పోషించింది. జనవరి 2023లో ఐసీసీ తొలిసారి నిర్వహించిన అండర్-19 విమెన్స్ టీ20 వరల్డ్ కప్లో 24 పరుగులు చేసి భారత జట్టు విజయంలో కీలక భూమిక పోషించింది. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హైదరాబాదీ క్రీడాకారిణి మిథాలీ రాజ్ తర్వాత తెలంగాణ నుంచి భారత జట్టులో స్థానం దక్కించుకొన్న క్రీడాకారిణిగా త్రిష నిలిచింది. అంతేకాదు, అప్రతిహతంగా తన క్రీడా సామర్థ్యంతో ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న త్రిష 2023లో "తెలంగాణ రాష్ట్ర విశిష్ట మహిళా పురస్కారం" అందుకుంది. మన తెలంగాణ తేజం త్రిష తన ఫిట్ నెస్ ను జాగ్రత్తగా కాపాడుకుంటూ, నిపుణుల ద్వారా అవసరమైన శిక్షణ పొందుతూ తన క్రీడా నైపుణ్యానికి మరిన్ని మెరుగులు దిద్దుకుంటూ అప్రతిహతంగా ముందుకు సాగాలని, తెలంగాణ రాష్ట్రానికి మరియు భారత దేశానికి క్రీడా జగత్తులో మరిన్ని పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టాలని ఆశిస్తూ "ఆల్ ది బెస్ట్" చెబుదాం రండి!

**యేచన్ చంద్ర శేఖర్**
**8885050822**



# విమానం, సైనిక హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో 64 మంది మృతి చెందినట్లే..:

### అమెరికా అగ్నిమాపక శాఖ చీఫ్ వెల్లడి

వాషింగ్టన్ ః అమెరికాలోని వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో విమానంలో ఉన్న మొత్తం 64 మంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అక్కడి అగ్నిమాపక శాఖ చీఫ్ వెల్లడించారు. ఇప్పటి వరకు 28 మృతదేహాలను నదిలోంచి బయటకి తీసినట్లు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, విమానంలో ఉన్న వారెవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతిపెద్ద ప్రమాదమన్నారు. విమానం తలకిందులుగా నది అడుగుభాగంలో కూరుకుపోయిందని, అక్కడికి దగ్గర్లోనే హెలికాప్టర్ శకలాలను కూడా గుర్తించామని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న జాన్ డొన్నెలీ తెలిపారు.
కాన్సాస్లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్ఏ ఎయిర్లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్పోర్టు రన్వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్స్కీ హెచ్-60 బ్లాక్హాక్ హెలికాప్టర్ను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికన్ ఎయిర్లైన్స్కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఇక, హెలికాప్టర్లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. వీరి గురించి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ఊబకాయంపై యుద్ధం

■ 'ఫిట్ ఇండియా' నినాదం ■ ఉత్తరాఖండ్లో పర్యటించిన ప్రధాని ■ ఫిట్ నెస్ పై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని మోదీ పిలుపు

ఉత్తరాఖండ్ ః దేశంలో ఊబకాయంతో బాధపడేవారి సంఖ్య పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఉత్తరాఖండ్లో పర్యటించిన ఆయన.. దేశంలో ఊబకాయం సమస్య వేగంగా పెరుగుతోందని.. నమోదైన గణాంకాలే చెబుతున్నాయని చెప్పారు. ఫిట్నెస్పై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఊబకాయంతో మధుమేహం, గుండె జబ్బులు వంటి వ్యాధుల ప్రమాదం పొంచి ఉందన్నారు. 'ఫిట్ ఇండియా' ఉద్యమం ద్వారా దేశంలోని నేటి యువత ఫిట్నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన పెంపొందించుకుం టున్నారని.. అది తనను ఎంతగానో సంతృప్తినిస్తోందని ప్రధానమంత్రి తెలిపారు.
శారీరక శ్రమ, క్రమశిక్షణ, సమతుల్య జీవితం అనేవి మనిషి జీవితంలో ఎంత ముఖ్యమైనవో.. ఈ జాతీయ క్రీడలు మనకు నేర్పిస్తాయన్నారు. సరైన వ్యాయామం, పౌష్టికాహారంపై దేశ ప్రజలు కచ్చితంగా దృష్టిపెట్టాలి. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం కోసం కేటాయించాలి. అలాగే సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం కూడా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. అలాగే మనం తీసుకునే ఆహారంలో చెడు కొలెస్ట్రాల్, నూనె కంటెంట్ తక్కువ ఉండేలా చూసుకోవాలని ప్రధాని అన్నారు. ప్రతీ నెలా రెండు లీటర్ల వంట నూనెను వాడుతున్నట్లయితే.. అందులో 10 శాతం మేరకు తగ్గించండి.. తద్వారా ఊబకాయాన్ని నివారించే మార్గాన్ని మీరే కనుగొనవచ్చు. ఇలాంటి చిన్నా చితకా హెూం రెమిడీస్ ద్వారా మీ శరీరంలో పెద్ద మార్పును తీసుకురావచ్చు. ఆరోగ్యకరమైన శరీరం మాత్రమే ఆరోగ్యకరమైన మనస్సును, ఆరోగ్యకరమైన దేశాన్ని సృష్టించగలదు. రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు, కార్యాలయాలు, రాజకీయ నాయకులు దీని గురించి అవగాహన కల్పించాలి. సరైన పోషకాహారం గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. మనమందరం కలిసికట్టుగా 'ఫిట్ ఇండియా'ని నిర్మిద్దామంటూ ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.



# బడ్జెట్ సమావేశాల్లోనే 'వక్ఫ్ బిల్లు'..

### అఖిలపక్షానికి జాబితా ఇచ్చిన కేంద్రం
### ఇప్పటికే వక్ఫ్ సవరణ బిల్లు కు : జేపీసీ ఆమోదం

డిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం (జనవరి 31) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలోనే నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశా ల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.
వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్సభ స్పీకర్కు అందించింది.
వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లిం ల కు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి.




# బడ్జెట్కు ముందే ఆర్థిక సర్వే ..

■ నిర్మలమ్మ ఊతమెంతని ఎదురు చూస్తున్న సామాన్యులు ■ ఈ సారీ తమమీద కరుణ ఉంటుందని భావిస్తున్న వేతన జీవులు ■ రైతాంగానికి భారీ సాయం అందే ఆస్కారం ■ ఈవి రంగానికి ప్రోత్సహించే అవకాశం




న్యూఢిల్లీ : ఫిబ్రవరి 1, 2025న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో సాధారణ బడ్జెట్ను ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్ కోసం దేశ వ్యాప్తంగా ఉన్న సామాన్యులు ఆశగా ఎదురు చూస్తున్నారు. నిర్మలా సీతారామన్కు ఇది వరుసగా ఎనిమిదవ బడ్జెట్ కావడం విశేషం. అంతేకాకుండా 8 కేంద్ర బడ్జెట్లను సమర్పించిన మొదటి కేంద్ర ఆర్థిక మంత్రిగా కూడా నిర్మలా సీతారామన్ రికార్డులకెక్కనున్నారు. 2019, మే 31న ఆర్థిక మంత్రిగా ప్రధాని మోడీ రెండో టర్మ్లో బాధ్యతలు తీసుకున్న నిర్మ లా సీతారామన్ ఆ ఏడాది తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ను పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. అనంతరం 2020-21, 2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు పూర్తి బడ్జెట్ను ప్రకటించారు. ఈ ఏడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 1న 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్-ఆన్ అకౌంట్ బడ్జెట్ను సమర్పించారు. ఇప్పుడు మరోసారి సమగ్ర బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. దీంతో వరుసగా ఆరుసార్లు బడ్జెట్ను ప్రవేశపెట్టిన గత ఆర్థిమంత్రి మొరార్జీ దేశాయ్ రికార్డును నిర్మలా సీతారామన్ అధిగమించారు. 1959-64 మధ్యకాలంలో మొరార్జీ దేశాయ్ ఐదు సమగ్ర, ఒక ఓట్-ఆన్ అకౌంట్ బడ్జెట్ను అందించారు. బడ్జెట్ ముందు ప్రభుత్వం ఆర్థిక సర్వేను ప్రకటిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక పనితీరును అంచనా వేయడం 2024-25 ఆర్థిక సర్వే ఉద్దేశ్యం. ఈ సర్వే తయారీ, సేవల వంటి పరిశ్రమలలోని సవాళ్లను పరిష్కరిం చడానికి, వృద్ధిని ప్రోత్సహించడానికి ఎలాంటి విధానాలను రూపొందించాలో వెల్లడిస్తుంది.

**ఆర్థిక సర్వే అంటే ఏమిటి? :** ఆర్థిక సర్వే అనేది దేశ ఆర్థిక వ్యవస్థ వివరణాత్మక విశ్లేషణను అందించే పత్రం. దీనిలో కొన్ని నిర్దిష్ట రంగాలపై దృష్టి పెట్టబడింది. ఇది రెండు భాగాలుగా విభజించబడింది - మొదటి భాగం ఆర్థిక పనితీరును అంచనా వేస్తుంది.. దీనిలో విద్య,పేదరికం, వాతావరణ మార్పు వంటి సామా జిక-ఆర్థిక సమస్యలను విశ్లేషిస్తుంది. రెండవ భాగంలో GDP వృద్ధి, ద్రవ్యోల్బణం, వాణిజ్యం అంచనాలను కూడా విశ్లేషిస్తారు.

**ఆర్థిక సర్వే ఎప్పుడు విడుదల అవుతుంది? :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగుస్తాయి. సాధారణంగా బడ్జెట్ ప్రసంగానికి ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంటే, దీనిని జనవరి 31న ప్రవేశపెడతారు.

**ఆర్థిక సర్వేను ఎవరు తయారు చేస్తారు? :** ఆర్థిక సర్వేను ఆర్థిక వ్యవహారాల శాఖలోని ఆర్థిక విభాగం తయారు చేస్తుంది. ఇది ప్రధాన ఆర్థిక సలహాదారు పర్యవేక్షణలో తయారు అవుతుంది. అయితే బడ్జెట్కు ముందు ఆర్థిక మంత్రి దీనిని విడుదల చేస్తారు.

**ఆర్థిక సర్వేలో ఏ విషయాలు ఉంటాయి ? :** ఆర్థిక సర్వేలోని రెండు భాగాలు వ్యవసాయం, పారిశ్రామిక ఉత్పత్తి, మౌలిక సదుపాయాలు, ఉపాధి, ద్రవ్య సరఫరా, ధరలు, దిగుమతులు-ఎగుమతులు, విదేశీ మారక నిల్వలు వంటి ఆర్థిక సూచికలను ప్రస్తావిస్తాయి. ఇది ఆర్థిక వ్యవస్థను ఏది ప్రభావితం చేస్తుందో, ప్రభుత్వ ఆర్థిక వ్యూహంపై దాని ప్రభావం ఏమిటో చూపిస్తుంది.

**ఆర్థిక సర్వేను ఎక్కడ, ఎలా చూడాలి? :** దీని ప్రత్యక్ష ప్రసారాన్ని సంసద్ టీవీ, పిఐబి ఇండియా ఛానెల్లో చూడవచ్చు. ఇది కాకుండా దీనిని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఫేస్బుక్ పేజీ లింక్లో కూడా చూడవచ్చు. లైవ్ అప్ డేట్స్ కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ఎక్స్ హ్యాండిల్ను కూడా ఫాలో కావచ్చు

# కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం..

ప్రయాగ్ : మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సెక్టార్-22లో కాసేపటి క్రితం అకస్మాత్తుగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడున్న టెంట్లు అంటుకోవడం మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్నాయి. దీంతో వెంటనే భక్తులంతా అక్కడ నుంచి భయంతో పరుగులు తీశారు. అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అసలు ప్రమాదం ఎలా జరిగింది..? అనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. కుంభమేళా వరుస అగ్ని ప్రమాదాలు భక్తులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.
కాగా.. రెండు రోజుల క్రితం కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సంఘటన స్థలంలో 20 మంది భక్తులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో పది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ భావోద్వేగానికి లోనయ్యారు. కుంభమేళాలో వరుస ఘటనలు హృదయ విదారకంగా ఉన్నాయని చెప్పారు. ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతే కాదు.. జ్యుడీషియల్ కమిషన్ కూడా సీఎం ఆదిత్యనాథ్ ఏర్పాటు చేశారు. అధికారులో నిరంతరం సీఎం టచ్లో ఉంటున్నారు. తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన భక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25లక్షల చొప్పున పరిహారం కూడా అందజేస్తున్నట్లు ప్రకటించారు. కుంభమేళా అథారిటీ, పోలీస్, పరిపాలన యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ దళాలు.. అన్ని యాక్టివ్ మోడ్లో ఉన్నాయని సీఎం చెప్పారు.
అయితే.. రోజురోజుకీ భక్తులు కుంభమేళాకు పోటెత్తుతున్నారు. రోజు లక్షల్లో భక్తులు అక్కడకు చేరుకుని పుణ్య స్నానాలు చేస్తున్నారు. ఇతర దేశాల నుంచి కూడా భక్తులు తరలి వస్తున్నారు. త్రివేణి సంగమంలో హరహర మహాదేవ్ అనే నినాదంతో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.
ఇవాళ జరిగిన అగ్నిప్రమాదం కుంభమేళాలో మూడవది. తొలిసారి జనవరి 19న మహా కుంభమేళాలో తొలి అగ్నిప్రమాదం సంభవించింది. ఆ అగ్ని ప్రమాదంలో దాదాపు 180 వరకు టెంట్లు తగలబడ్డాయి. మహాకుంభమేళా ప్రాంతంలో శాస్త్రి బ్రిడ్జి సమీపంలోని సెక్టార్-19లో గీతా ప్రెస్ క్యాంప్లో అగ్నిప్రమాదం సంభవించింది. వంటగదిలో టీ చేస్తుండగా గ్యాస్ లీక్ కావడంతో ప్రమాదం సంభవించింది. అనంతరం సిలిండర్లు పేలడంతో టెంట్లు భారీగా అంటుకున్నాయి. అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.
కుంభమేళా రెండో అగ్ని ప్రమాదం జనవరి 25న జరిగింది. కుంభమేళాకు సమీపంలో రెండు వాహనాల్లో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను ఆర్పేయడంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహాకుంభమేళాలో వరుస అగ్ని ప్రమాదాలు భక్తులను ఆందోళన కలగజేస్తున్నాయి. అయితే దేశం నలుమూలలు, ఇతర దేశాల నుంచి కూడా ప్రయాగ్ రాజ్కు భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు.



## నోబెల్ శాంతి బహుమతి రేసులో ఎలాన్ మస్క్..!

వాషింగ్టన్ : ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి- 2025 రేసులో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు యూరోపియన్ పార్లమెంట్ సభ్యుడు బ్రాంక్ గ్రిమ్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు.'ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ నోబెల్ శాంతి బహుమతి అభ్యర్థిత్వానికి ఎంపికయ్యారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, మానవ హక్కులపై ఆయన ఎక్స్ వేదికగా తన నిబద్ధతను చాటుకున్నారు' అని గ్రిమ్స్ పేర్కొన్నారు. జనవరి 29న ఈ అభ్యర్థిత్వాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు ఇక, గతేడాది ఫిబ్రవరిలోనూ మస్క్ నోబెల్ శాంతి బహుమతి రేసులో ఉన్నారు. అప్పట్లో నార్వేకు చెందిన పార్లమెంటు సభ్యుడు మారియస్ నీల్సన్ ఆయన పేరును ప్రతిపాదించారు.



### జయలలిత ఆస్తులు

## తమిళనాడు ప్రభుత్వానికి బదిలీ

### జయ ఆస్తుల కేసులో సీబీఐ కోర్ట్ ఆదేశం



చెన్నై : తమిళనాడు మాజీ సీఎం, దివంగత నటి జయలలితకు చెందిన జప్తు చేసిన ఆస్తులన్నింటినీ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని సీబీఐ కోర్ట్ ఆదేశించింది. జయలలిత మేనకోడలు జె.దీప, మేనల్లుడు జె.దీపక్ దాఖలు చేసిన పిటిషన్ను జనవరి 1న కర్ణాటక హైకోర్ట్ తోసిపుచ్చిన తరువాత సీబీఐ కోర్ట్ ఈ ఆదేశాలు జారీ చేసింది.జయలలిత అదాయవనరులకు మించి ఆస్తులు కూడబట్టిన కేసులో దోషిగా తేలారు. కానీ 2016తో ఆమె మరణించిన తరువాత ఆ కేసు విచారణను కోర్టు నిలిపివేసింది. అయితే ఆమె ఆస్తుల జప్తును సుప్రీంకోర్ట్ సమర్ధించింది. అయితే జయలలితపై ఉన్న కేసును కొట్టివేసినందున, ఆమె ఆస్తులను జప్తు చేయకూడదని ఆమెకు చెందిన బంధువులు వాదించారు. అయితే ప్రత్యేక కోర్ట్ ఈ కేసులో ఇతరులను దోషులుగా నిర్ధరించిందని, అందువల్ల ఆస్తుల జప్తు చెల్లుబాటు అవుతుందని హైకోర్ట్ తీర్పు ఇచ్చింది. చెన్నైలోని పోయెస్ గార్డెన్లోని జయలలిత నివాసం- వేద నిలయం, డీఏ కేసుతో ముడిపడి ఉన్న అనేక భూములు, ఎస్టేట్లు ఉన్నాయి. అలాగే ఆమె పేరుమీదున్న బ్యాంక్ డిపాజిట్లు, ఇతర ఆస్తులు ఉన్నాయి. ఇవికాక బంగారు ఆభరణాలు ఉన్నాయి.

## నోటీసులతో ఈసీ రాజకీయం

### ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్




న్యూఢిల్లీ : యమునా నది కాలుష్యంపై చేసిన వ్యాఖ్యలపై తనకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) నోటీసులు పంపి రాజకీయం చేస్తోందని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఈసీ పంపిన నోటీసుల్లో ఉపయోగించిన భాష కూడా సరిగా లేదని అభ్యంతరం తెలిపారు. తాను జీవించి ఉన్నంతకాలం దిల్లీ ప్రజలను కలుషితమైన నీళ్లను తాగనివ్వను అని అన్నారు. 'యమునా నది కాలుష్యంపై ఈసీ నాకు నోటీసులు పంపింది. నోటీసుల్లో ఉపయోగించిన భాష కూడా సరిగా లేదు. ఇలా నోటీసులు పంపి ఈసీ రాజకీయం చేస్తోంది. కమిషనర్ ఎన్నికల సంఘం విశ్వసనీయతను దెబ్బతీశారు. పదవీ విరమణ తర్వాత ఉద్యోగం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నారు. భారతదేశ చరిత్రలో ఆయనలాగా ఎన్నికల కమిషన్ను ఎవరూ పాడుచేయలేదు. కావాలంటే దిల్లీలో ఏదైనా స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. నేను మూడు బాటిళ్ల కలుషితమైన నీటిని ఎన్నికల కమిషన్కు పంపిస్తా. వాటిని ముగ్గురు ఎన్నికల కమిషనర్లు విలేకర్ల సమావేశంలో తాగండి. అప్పుడు నేను తప్పును ఒప్పుకుంటా' అని కేజ్రీవాల్ సవాల్ విసిరారు.

**'కేజ్రీవాలకు మరో అవకాశం ఇస్తాం' :** అంతకుముందు, యమునా నదిలో అమోనియా స్థాయి పెరగడాన్ని, నదిని విషపూరితం చేశారన్న ఆరోపణలతో కలపవద్దని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్కు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. యమునా నదిని హరియాణా ప్రభుత్వం విషపూరితం చేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని ఆయనకు మరో అవకాశం ఇచ్చింది. యమునా నది అంశంపై బుధవారం కేజ్రీవాల్ ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందని ఎన్నికల సంఘం ఈ మేరకు పేర్కొంది. అందులో భాగంగా యమునా నదిలో ఎక్కడ విషం కలిపారు? అది ఏ మోతాదులో, ఏ రూపంలో ఉంది? అనే వివరాలు తెలపాలని సూచించింది. దిల్లీ జల్ బోర్డు సిబ్బందిలో ఏ ఇంజినీర్లు ఈ అంశాన్ని గుర్తించారో పూర్తి వివరాలను జనవరి 31(శుక్రవారం) ఉదయం 11 గంటల లోపు చెప్పాలని కేజ్రీవాల్ను ఈసీ కోరింది. లేని పక్షంలో కమిషన్కు ఈ విషయంలో తగిన నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఉంటుందని తేల్చి చెప్పింది.

**14 పేజీలతో వివరణ :** హరియాణా ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై 14 పేజీల లేఖతో బుధవారం ఎన్నికల సంఘానికి కేజ్రీవాల్ వివరణ ఇచ్చారు. హరియాణా నుంచి దిల్లీకి వస్తున్న యమునా నది జలాలు ఇటీవలి కాలంలో చాలా వరకు కలుషితం అయ్యాయని, విషపూరితంగా ఉన్నాయని చెప్పారు. ఆ నీరు తాగితే మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, మరణాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ వివరణపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఈసీ ఆధారాలతో సహా పూర్తి వివరాలు చెప్పాలని నోటీసులు ఇచ్చింది.

## ఓడిపోతామనే కేజ్రీవాల్ చిల్లర రాజకీయాలు

### కేంద్రమంత్రి అమిత్ షా



డిల్లీ: వచ్చే నెల 5న జరగనున్న దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకే ఆప్ అధినేత కేజ్రీవాల్ యమునా నదిలో భాజపా విషం కలిపిందని ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఈ మేరకు ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఆప్ పాలనలో యమునా నది కలుషితమైపోయిందని.. దిల్లీ ప్రజలతో మురికి నీటిని తాగిస్తోందని విమర్శించారు. దిల్లీ ఎన్నికల్లో ఓడిపోతామని కేజ్రీవాల్ గ్రహించారని.. అందుకే చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. దిల్లీలో ఆప్ పాలనను తరిమికొట్టేందుకు ఫిబ్రవరి 5 అనేది ఒక అవకాశమని పేర్కొన్న ఆయన.. ఆ రోజు భాజపాకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. భాజపా అధికారంలోకి వస్తే దిల్లీని నంబర్ వన్ రాజధానిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

**దిల్లీలో గెలుపు మాదే..** మరోవైపు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ దిల్లీ కంటోన్మెంట్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో చెప్పిన విషయాలను అమలు చేసే ఏకైక పార్టీ భాజపా మాత్రమేనన్నారు. దిల్లీలో ఈసారి భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.



# డిస్కంలను లాభాల బాట పట్టిద్దాం

● గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు కేంద్రం గ్రాంట్‌ను పెంచాలి ● ఐదు రాష్ట్రాల విద్యుత్ శాఖా మంత్రుల సమావేశంలో మంత్రి గొట్టిపాటి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మరో ఐదు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులతో వర్చువల్ గా సమావేశం అయ్యారు. కేంద్ర ఇంధన శాఖ సూచనలతో ఆర్థికంగా నష్టాలు ఎదుర్కొంటున్న వివిధ రాష్ట్రాల డిస్కంలను లాభాల బాట పట్టించడమే లక్ష్యంగా సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో గురువారం ఈ సమావేశం జరిగింది. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తమిళనాడు, కర్ణాటక, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ లకు చెందిన విద్యుత్ శాఖ మంత్రులు పాల్గొన్నారు. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితుల పై కీలకంగా చర్చించారు. బకాయిలతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే దానిపై మంత్రులు సమాలోచనలు జరిపారు. అదనపు నష్టాలు, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు ప్రభుత్వం నుంచి డిస్కంలకు రావాల్సిన, ఇతర మొండి బకాయిల వసూళ్ల పై ముఖ్యంగా దృష్టి సారించాలని నిర్ణయించారు. దీనితో పాటు పీఎం సూర్యఘర్, కుసుమ్ లాంటి పథకాలను ప్రోత్సహించి డిస్కంల భారాలను తగ్గించేలా కార్యాచరణ చేపట్టాని నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తీర్మానించారు.

ఈ సమావేశంలో బ్యాటరీ స్టోరేజ్ కెపాసిటీని వెయ్యి మెగావాట్ల నుంచి రెండు వేల మెగావాట్లకు పెంచాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా వినియోగించుకునేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం గ్రాంట్ ను పెంచాలని మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# విజయం సాధించాలి

● ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలి

● కేవలం ఏడు నెలల్లోనే తీసుకొచ్చిన పెట్టుబడులు, రాబోతున్న ఉద్యోగ అవకాశాల గురించి ప్రచారం చేయాలి ● నారా లోకేష్

అమరావతి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంబంధిత జిల్లాల ఇంఛార్జ్ మంత్రులతో సమావేశం అయ్యారు. కృష్ణా మరియు గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఆలపాటి రాజా, తూర్పు గోదావరి – పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ఇంఛార్జ్ మంత్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా 2023 లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను లోకేష్ గుర్తుచేసుకున్నారు. అప్పుడు టిడిపి గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేశాయని, సాధారణ ఎన్నికలో సాధించిన ఘన విజయానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయం నాంది అయ్యిందని అన్నారు. అప్పుడు 8 నెలల ముందే అభ్యర్థులను ఖరారు చేయడం, ప్రతి వారం అభ్యర్థులు, పార్టీలో ముఖ్య నాయకులతో ఒక సమీక్షా సమావేశం నిర్వహించి అనుసరించాల్సిన వ్యూహాల పై చర్చించిన విషయాన్ని మంత్రులకు వివరించారు. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నమో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్ గా తీసుకోవాలని లోకేష్ అన్నారు. ప్రతి ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలవాలి, సోషల్ మీడియా పెద్ద ఎత్తున వినియోగించుకోవాలి, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేష్ అన్నారు. జగన్ రెడ్డి గారి పాలనలో అప్పుల ఊబిగా మారిన రాష్ట్రాన్ని కేవలం 7 నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా అభివృద్ధి బాట పట్టిస్తున్నారో ఓటర్లకు వివరించాలి. ఏడు నెలల్లోనే రూ.6,33,568 కోట్లు పెట్టుబడులు తీసుకురావడం తద్వారా 4,10,125 మంది యువత రానున్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించాలి. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలి. ఏడేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థ లో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్య ను గాడిన పెట్టేందుకు విసీల నియామకం, రిక్రూట్మెంట్, తదితర అంశాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని లోకేష్ అన్నారు. ఇంఛార్జ్ మంత్రులు అంతా సమావేశాలు ఏర్పాటు చేసుకొని పార్టీ యంత్రాంగాన్ని ఎన్నికల కోసం సన్నద్ధం చేయాలని లోకేష్ అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

### ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్-2025

## క్యాలెండర్‌ని ఆవిష్కరించిన సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్-2025 క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఏపీపీజేఏ సభ్యులు సీఎంను సచివాలయంలో కలిసి ఆయన చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. క్యాలెండర్‌లో పొందుపరిచిన ఫోటోలను సీఎం ఆసక్తిగా చూశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వారిలో ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు విజయ భాస్కర్, నారాయణ, మహేష్, ప్రశాంత్, సతీష్ ఉన్నారు.

# సీఎం చంద్రబాబుకు షర్మిల లేఖ

● ప్రత్యేక హోదాపై పార్లమెంట్‌లో డిమాండ్ చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల బహిరంగ లేఖ రాశారు. రేపటి నుంచి ప్రారంభం అయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక హోదాపై పట్టుబట్టాలని డిమాండ్ చేశారు. హోదానే రాష్ట్ర అభివృద్ధికి సంజీవని... హోదాతోనే సంపద సృష్టి అని తెలిపారు. ఏపీ అప్పుల్లో ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని.. హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కోసం కేంద్రం వద్ద దేహి అని ప్రాధేయపడవద్దని చెప్పారు. హోదా ఉంటే కేంద్రమే 30 శాతం నిధులు రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉంటుందని ఇప్పటికైనా తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం దావోస్‌ల చుట్టూ తిరగడం కాదని.. హోదాతో రాష్ట్రానికి కంపెనీలు క్యూ కడతాయని గ్రహించాలని అన్నారు. పరిశ్రమలకు భారీగా రాయితీలు, వందశాతం ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఉటుందని చెప్పారు. వందశాతం ఇన్ కం టాక్స్ రాయితీలు ఉండటంలో పరిశ్రమలు రెక్కలు కట్టుకొని రాష్ట్రానికి వస్తాయని,, దీంతో లక్షల్లో ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పుకొచ్చారు. పన్ను రాయితీలతో అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయని చెప్పారు.

సగం ధరకే విద్యుత్ పంపిణీ జరుగుతుందన్నారు. ఇప్పటికే హోదా సాధించుకున్న రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధి 400 రెట్లుగా ఉందని గుర్తుచేశారు. ఇన్ని లాభాలు హోదాతో సాధ్యం అవుతుంటే.. వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఉంటే.. ఎంత అభివృద్ధి అవుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు.ప్రత్యేక హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసహరించుకోవాలని అన్నారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే అవకాశం మీకు ఉన్నప్పుడు.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అడగడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

### తెలంగాణలో ఉధృతం అవుతున్న

# బీసీ ఉద్యమం

● అన్ని వర్గాలు ఏకమై నినదిస్తున్న బీసీలు ● మేధావులను కదిలిస్తున్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ● వరంగల్ వేదికగా ఫిబ్రవరి 2న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భారీ బహిరంగ సభ ● ఈడబ్ల్యూఎస్‌ను ప్రశ్నిస్తూనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ ● దేశంలోని బీసీ నేతలకు ఆహ్వానం ● మరో తెలంగాణ తలపించే విధంగా ఉద్యమం ● సైకిల్ యాత్రతో బీసీలను జిల్లాలలో చైతన్య పరుస్తున్న బత్తుల సిద్దేశ్వర పటేల్, పర్వత సతీష్ ● బీసీ ఉద్యమానికి మేము సైతం అంటున్న ఎంబీసీలు ● ఎంబీసీల సమావేశాలతో చైతన్యం చేస్తున్న బంగారు నరసింహ సాగర్ ● మన ఆలోచన వేదిక ద్వారా సమాలోచనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉధృతం అవుతుంది. బీసీ కులాలనుని ప్రధాన కులాలతో పాటు ఎంబీసీలు సైతం కలిసి రావడంతో బీసీ ఉద్యమం మరింత బలోపేతం అవుతోంది. బీసీ ఉద్యమాన్ని రగిలించి వెలిగించడంలో భాగంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 2వ తేదీన వరంగల్ ని ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ లో నిర్వహించ తలపెట్టిన బీసీ బహిరంగ సభకు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన బీసీ నేతలను ఆహ్వానిస్తున్నట్లు తెలిసింది. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ ఆజాది అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర పటేల్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర తలపెట్టగా ఆ యాత్రను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రారంభించారు. గత పది రోజులుగా గ్రామ గ్రామీణ సైకిల్ యాత్రతో బీసీలను చైతన్య పరుస్తున్నారు. సైకిల్ యాత్రలో పర్వత సతీష్ కుమార్ సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా స్థానిక సంస్థలు 42 శాతం రిజర్వేషన్లు ఎలక్షన్ లే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని వర్గాలు పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం పెద్దన్న పాత్ర పోషిస్తుంది. ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలను చేసేందుకు సమావేశాలు నిర్వహించారు. బీసీ మేధావులను సమాజానికి పరిచయం చేస్తే ప్రభుత్వాలు బీసీలకు చేసిన అన్యాయం పై ప్రశ్నిస్తున్నారు. ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో స్టార్ హోటల్ లో భారీ సమావేశం ఏర్పాటు చేయడం ఈ సమావేశానికి పెద్ద ఎత్తున మేధావులు తరలిరావడంతో బీసీ ఉద్యమంలో పెద్దన్న పాత్ర పోషిస్తుంది. అంతేగాక భారత రత్న కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు వరంగల్ లో నిర్వహించి మేధావులను కదిలించే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీలకు జరిగిన అన్యాయంపై సమర శంఖం పూరించి ఇప్పటికే మిర్యాలగూడ, నలగొండ లలో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి బీసీలకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి రెండో తేదీన తీన్మార్ మల్లన్న వరంగల్ జిల్లా వేదికగా భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్నారు. ముందస్తుగానే గ్రామ గ్రామం నుండి బీసీలను వరంగల్ సభకు వచ్చే విధంగా చైతన్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం ఉధృతం చేశారు. కులాలుగా విడిపోకుండా బీసీలందరం ఒకటనే విధంగా బీసీ కులమే అనే ఏకైక ఎజెండా అనే విధంగా బీసీలను చైతన్యం చేసేందుకు మన ఆలోచన సమాలోచనలు చేస్తూ కటకం నరసింగ రావు గత ఆరు నెలలుగా నిరంతర సమావేశాలు ఏర్పాటు చేశారు. దీంతో బీసీలలోని అన్ని వర్గాలను ఏకం చేసేందుకు అద్భుతమైన ప్లాట్ ఫాంగా ఆలోచన వేదిక పనిచేస్తుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంస్థలు నాయకులు కులాలకు అతీతంగా అందరూ ఏకమై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తే తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమం దేశానికే దిక్సూచి అవుతుందని చెప్పక తప్పదు.

### ఏపీ వక్ఫ్ బోర్డ్‌కు తెలంగాణ నుంచి రావాల్సిన

# 50 కోట్లు బకాయిలు ఇప్పించండి

● తెలంగాణలో ఉన్న ఏపీ వక్ఫ్ బోర్డ్ రికార్డులను తెప్పించండి

● షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలంగాణ వక్ఫ్ బోర్డ్ నుంచి ఏపీ వక్ఫ్ బోర్డ్ కు రావాల్సిన 50 కోట్ల పెండింగ్ బకాయిలను ఇప్పించాలని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కోరారు. అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కలిసి పలు సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కు చెందిన అన్ని రికార్డులు (డిజిటల్ రికార్డులతో సహా), పత్రాలు తెలంగాణ నుంచి బదిలీ చేయలేదని, ఆస్తులను అప్పగించలేదని తెలిపారు. చాలా వ్యాజ్యాలు / కోర్టు కేసులకు ఆ ఫైల్ల నుండి మెటీరియల్ అవసరమని పేర్కొన్నారు.

ఏపీ వక్ఫ్ బోర్డు వద్ద రికార్డులు లేని కారణంగా చట్టపరమైన విషయాలలో కౌంటర్లు దాఖలు చేయలేకపోతున్నామని తెలిపారు. త్వరితగతిన ఏపీ వక్ఫ్ బోర్డుకు చెందిన రికార్డులు అందేలా చేయాలని కోరారు. ఆదాయం లేని 1500 మసీదుల పెండింగ్ దరఖాస్తులను, మసీదులు, కాంపౌండ్ గోడలు గ్రేవ్ యార్డ్లు, ఈద్గాలు, అషూర్ ఖానాలు, దర్గాలు మొదలైన వాటి నిర్మాణం మరియు మరమ్మతుల కోసం 2024-25 సంవత్సరానికి గాను 10.00 కోట్లు, వక్ఫ్ ఆస్తులను ఆక్రమణల నుండి రక్షించడానికి, సరైన చర్యలు తీసుకోవడానికి, అలాగే ఆస్తులకు ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డ్ ల ఏర్పాటు, తదితర చర్యలకు రూ. 50.00 కోట్లు, హై కోర్టు, వక్ఫ్ ట్రిబ్యునల్, అపెక్స్ కోర్ట్ మరియు మొదలైన కేసులను వాదించడానికి చట్టపరమైన ఖర్చుల ఖర్చు కోసం 5 కోట్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆన్‌లైన్ వారికి ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరారు. 2014లో నెల్లూరు లోని బారా షహీద్ దర్గా ప్రాంగణంలో రొట్టెల పండుగ-ఇస్లామిక్ కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి, ఇతర అనుబంధ అభివృద్ధి కోసం 20 కోట్లు విడుదల చేశారని, దానిని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తెలిపారు.



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము

## పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref.: బి1/05/2021 తేది: 30-01-2025

ఫారమ్ నెం, VI(ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125 సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వారి విస్తీర్ణం య. 15.70 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ కాలువకు కి.మీ. 176.749 నుండి కి.మీ. 177.809 వరకు కాలువ ఏర్పాటు చేయు నిమిత్తము భూమి అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

ప్రత్యేక కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వారి విస్తీర్ణం య.15.70 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ కాలువకు కి.మీ. 176.749 నుండి కి.మీ. 177.809 వరకు కాలువ ఏర్పాటు నిమిత్తము అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

జిల్లా: అనకాపల్లి మండలం : అనకాపల్లి గ్రామం: అనకాపల్లి దక్షిణం -1

| క్రమ సంఖ్య | సర్వే నెం. / సబ్ డివిజన్ నెం. | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం (ఎ.సెం.) | సేకరించవలసిన విస్తీర్ణం (ఎ.సెం.) | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు/ కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 794-11B | ప్రభుత్వ నంజ | 2.67 | 0.75 | అగ్నిహోత్రం లలిత (భర్త) కోదండపాణి | 794-11A | 806 | 805 | 776 | - |
| 2 | 796-2A2 | ప్రభుత్వ నంజ | 0.66 | 0.61 | కొణతాల లక్ష్మీబాయి (భర్త) రమేష్ కాండ్రేగుల శంకరరావు (తండ్రి) సన్న అప్పారావు కాండ్రేగుల నాగేశ్వరరావు (తండ్రి) సన్న అప్పారావు | 796-2A1 | 796-2A3 | 796-2B, 6A, 7 | 797 | - |
| 3 | 796-2B | ప్రభుత్వ నంజ | 0.12 | 0.12 | కొణతాల లక్ష్మీబాయి (భర్త) లేటు రమేష్ | 796-1 | 796-2A2 | 796-7 | 796-2A2 | - |
| 4 | 796-6A | ప్రభుత్వ నంజ | 0.72 | 0.10 | కాండ్రేగుల శంకరరావు (తండ్రి) సన్న అప్పారావు కాండ్రేగుల నాగేశ్వరరావు (తండ్రి) సన్న అప్పారావు | 796-7 | 796-6B | 796-9 | 796-2A2 | - |
| 5 | 796-7 | ప్రభుత్వ నంజ | 0.92 | 0.92 | కొణతాల లక్ష్మీబాయి (భర్త) (లేటు రమేష్) | 796-1, 817 | 796-6A | 796-8 | 796-2A2, 2B | కొబ్బరి చెట్లు-2 కొబ్బరి మొక్క-1 బావి |
| 6 | 796-8 | ప్రభుత్వ నంజ | 0.62 | 0.62 | మద్దాల కృష్ణ (తండ్రి) మహాలక్ష్మి నాయుడు మద్దాల సత్తిబాబు (తండ్రి) మహాలక్ష్మి నాయుడు | 817 | 796-9 | 816, 815 | 796-7 | - |
| 7 | 797-1B | ప్రభుత్వ నంజ | 1.88 | 0.48 | కాండ్రేగుల ప్రసాద్ (తండ్రి) సంజీవ అప్పారావు | 797-1A | 799 | 797-2A2 | 798 | జామయిల్ తోట |
| 8 | 797-2A | ప్రభుత్వ నంజ | 0.76 | 0.30 | శ్రీ మద్దాల రాజు (తండ్రి) రాజముని | 797-2A1 | 799 | 797-2B2 | 797/1B | - |
| 9 | 797-2B | ప్రభుత్వ నంజ | 0.78 | 0.32 | శ్రీ మద్దాల రాజు (తండ్రి) రాజముని | 797-2B1 | 799 | 797-3B, 3D | 797-2A2 | - |
| 10 | 797-3B | ప్రభుత్వ నంజ | 1.38 | 0.61 | కాండ్రేగుల రమణబాబు కాండ్రేగుల శివాజీ బొడ్డేటి వెంకటరమణ మూర్తి | 797-3A | 797-3D | 797-3C | 797-2B2 | - |
| 11 | 797-4A | ప్రభుత్వ నంజ | 0.20 | 0.05 | కాండ్రేగుల నూకరాజు (తండ్రి) అప్పలనాయుడు | 797-5B | 797-4B | 797-8A | 797-3C | - |
| 12 | 797-5B | ప్రభుత్వ నంజ | 0.43 | 0.21 | జూపల్లి విజయ గోపాల రెడ్డి (తండ్రి) చిన్న హుస్సేన్ రెడ్డి | 797-5A | 797-4A | 797-7B, 8A | 797-3C | - |
| 13 | 797-7B | ప్రభుత్వ నంజ | 0.26 | 0.17 | కాండ్రేగుల నూకరాజు (తండ్రి) అప్పలనాయుడు | 797-7A | 797-8A | 796 | 797-5B | - |
| 14 | 797-8A | ప్రభుత్వ నంజ | 0.30 | 0.07 | మద్దాల రాజు (తండ్రి) రాజ ముని | 797-7B | 797-8B | 796 | 797-4A, 5B | - |
| 15 | 798-8B | ప్రభుత్వ నంజ | 0.65 | 0.09 | కొణతాల జోగిలక్ష్మి నారాయణ | 798-8A | 799 | 797 | 798-9B | - |
| 16 | 798-9B | ప్రభుత్వ నంజ | 0.21 | 0.14 | కాండ్రేగుల వెంకట రమణ (తండ్రి) అప్పలనాయుడు | 798/9A | 798/15A | 798-8B | 798-11 | - |
| 17 | 798-11B | ప్రభుత్వ నంజ | 0.11 | 0.10 | కాండ్రేగుల వెంకట రమణ (తండ్రి) అప్పలనాయుడు | 798-11A | 798-15A | 798-9B | 798-12B | - |
| 18 | 798-12B | ప్రభుత్వ నంజ | 1.41 | 0.21 | మల్ల సత్యవతి (భర్త) వెంకటరత్నం నాయుడు | 798-12A | 798-14B, 15A | 798-11 | 798-14B | కొబ్బరి చెట్లు-2 |
| 19 | 798-14B | ప్రభుత్వ నంజ | 0.63 | 0.51 | దాడి ఈశ్వర సుబ్రహ్మణ్యం (ఎ.0.39 సెంట్లు) దాడి వెంకట రామ తులసి నాగేశ్వర రావు (ఎ.0.12 సెంట్లు) | 798-14A | 798-16 | 798-12B, 15A | 798-1 | కొబ్బరి చెట్లు-30 జామ-1 |
| 20 | 798-15A | ప్రభుత్వ నంజ | 0.67 | 0.49 | మల్లా సుధారాణి (తండ్రి) బొడ్డేడ వెంకట అప్పారావు | 798-9B, 11B, 12B | 798-15B | 799 | 798-14B | కొబ్బరి చెట్లు-2 |
| 21 | 799-1A | ప్రభుత్వ నంజ | 0.83 | 0.40 | వెంటకోట నరసింగరావు (తండ్రి) అప్పలనాయుడు మద్దల అప్పలశరసయ్య (తండ్రి) రాములు | 797 | 799-1C | 799-1B | 798 | - |
| 22 | 805-5B | ప్రభుత్వ నంజ | 0.75 | 0.23 | మల్లా అచ్చియ్య | 805-5A | 805-6 | 798 | 698 | కొబ్బరి చెట్లు-7 టేకు-1 |
| 23 | 805-6 | ప్రభుత్వ నంజ | 0.41 | 0.41 | కొణతాల వెంకట రమణ (తండ్రి) అప్పల నాయుడు | 805-5B | 805-7A, 8A | 798 | 698, 806 | కొబ్బరి చెట్లు-14 |
| 24 | 805-7A | ప్రభుత్వ నంజ | 1.12 | 0.21 | బుద్ద అప్పలనాయుడు (తండ్రి) వెంకట నారాయణ | 805-6 | 805-7B | 805-8A | 806 | - |
| 25 | 805-8A | ప్రభుత్వ నంజ | 2.78 | 0.07 | బుద్ద సత్యనారాయణ (తండ్రి) వెంకట నారాయణ | 805-6 | 805-8B | 798 | 806 | - |
| 26 | 806-1A | ప్రభుత్వ నంజ | 1.07 | 0.85 | పీలా వెంకట రెడ్డి నాయుడు (తండ్రి) వెంకట సత్యనారాయణ | 698 | 806-1B | 805 | JP Agraharam (V) | - |
| 27 | 815-1A | ప్రభుత్వ నంజ | 1.64 | 0.29 | యాళ్ళపు నూకరమణ (కన్నయ్య) | 816 | 815-1B | 815-2A | 796 | - |
| 28 | 815-2A | ప్రభుత్వ నంజ | 1.60 | 0.28 | కాండ్రేగుల బాల మురళి వెంకట రావు (వెంకట సూర్య ప్రకాశ రావు) | 816 | 815-2B | 815-3A2, 3B | 815-1A | - |
| 29 | 815-3A2 | ప్రభుత్వ నంజ | 0.58 | 0.37 | కొణతాల శివ సత్యనారాయణ (రామునాయుడు) | 815-3A1, 816 | 815-3B | 815-3A1, 892 | 816, 815-2A | - |
| 30 | 815-3B | ప్రభుత్వ నంజ | 0.58 | 0.58 | కొణతాల శివ సత్యనారాయణ (రామునాయుడు) | 815-3A2 | 815-2A, 814 | 892 | 815-2A | బెల్లం క్రషర్ పాక-1 బెల్లం తయారీ బడ్డి పాక- 1 |
| 31 | 816-8 | ప్రభుత్వ నంజ | 0.37 | 0.07 | బుద్ద చిన శ్రీనివాసరావు | 816-8A | 816-9, 10B | 816-10B | 817 | కొబ్బరి మొక్కలు-12 |
| 32 | 816-9 | ప్రభుత్వ నంజ | 0.33 | 0.33 | కొణతాల శివ సత్యనారాయణ (తండ్రి) రామునాయుడు | 816-8B | 815 | 816-10B | 796 | - |
| 33 | 816-10 | ప్రభుత్వ నంజ | 0.33 | 0.32 | కొణతాల శివ సత్యనారాయణ (తండ్రి) రామునాయుడు | 816-10A, 11 | 815 | 815, 816-14B | 816-9 | - |
| 34 | 816-14B | ప్రభుత్వ నంజ | 0.72 | 0.04 | బుద్ద ఈశ్వర అప్పలనాయుడు (తండ్రి) జగ్గప్పల స్వామి మరియు బుద్ద శ్రీనివాసరావు (తండ్రి) జగ్గప్పల స్వామి | 816-14A | 815 | 816-14A | 816-10B | - |
| 35 | 817-3B | ప్రభుత్వ నంజ | 1.27 | 0.11 | 1)బుద్దా సూరిబాబు 2)బాపు నారాయణమ్మ 3)కాండ్రేగుల నాగేశ్వరరావు 4)బుద్దా నరసింగరావు | 817-3A | 796 | 816 | 795, 796 | - |
| 36 | 892-1B | ప్రభుత్వ నంజ | 1.02 | 0.12 | బుద్ద చిన్న శ్రీనివాసరావు (తండ్రి) సన్న అప్పారావు | 892-1A | 892-2B, 894 | 892-2B, 894 | 893 | కొబ్బరి చెట్లు-10 కొబ్బరి మొక్కలు-4 |
| 37 | 892-2 | ప్రభుత్వ నంజ | 1.88 | 1.34 | 1) శ్రీ కొణతాల అచ్చియ్యనాయుడు,<br>2)కొణతాల నూక అప్పారావు<br>3) కాండ్రేగుల మచ్చిరాజు<br>4)మద్దాల సత్యనారాయణ<br>5)మద్దాల వెంకట అప్పారావు<br>6)కొణతాల కుమారి (భర్త) వెంకట నూక అప్పారావు | 892-1B, 2A | 892-2C, 2A | 892-4A | 892-1B, 894 | కొబ్బరి చెట్లు-42 మామిడి-1 అరటి మొక్కలు<br>కొబ్బరి చెట్లు-21 కొబ్బరి మొక్కలు-12 సీతాఫలం-1<br>కొబ్బరి చెట్లు-26 సీతాఫలం-4<br>కొబ్బరి చెట్లు-24 కొబ్బరి మొక్కలు-13 టేకు-1 మామిడి-1<br>కొబ్బరి చెట్లు-24 కొబ్బరి మొక్కలు-13 టేకు-1 నేరేడు-1<br>- |
| 38 | 892-3A | ప్రభుత్వ నంజ | 1.38 | 0.16 | మద్దాల వెంకట అప్పారావు<br>మద్దల సత్యనారాయణ | 892-2B | 892-3B | 892-4A | 892-3B | టేకు-1 కొబ్బరి చెట్లు-11 అరటి మొక్కలు<br>టేకు-1 నేరేడు-1 కొబ్బరి చెట్లు-11 అరటి మొక్కలు |
| 39 | 892-4A | ప్రభుత్వ నంజ | 1.00 | 0.18 | బుద్ద జగదీశ్వర రావు | 892-4B | 892-4B | 892-4B | 892-2B, 3A | కొబ్బరి చెట్లు-25 వేప-1 |
| 40 | 893 | ప్రభుత్వ నంజ | 0.51 | 0.51 | సూరిశెట్టి నూకరాజు (తండ్రి) సన్యాసినాయుడు సూరిశెట్టి సన్యాసి అప్పారావు (తండ్రి) సన్యాసి నాయుడు | 894 | 894 | 892 | 894 | కొబ్బరి చెట్లు-55 అరటి తోట |
| 41 | 894-1B | ప్రభుత్వ నంజ | 1.06 | 0.63 | మద్దాల వెంకట అప్పారావు (లేటు మహాలక్ష్మి నాయుడు) (ఎ.0.53 సెంట్లు)<br>మద్దాల సత్యనారాయణ(లేటు అప్పలనాయుడు) (ఎ.0.10 సెంట్లు) | 894-1A | 893, 894-3A, 4A | 894-2B | General Market Ward | కొబ్బరి చెట్లు-52 తాడి-2<br>కొబ్బరి చెట్లు-52 తాడి-2 |
| 42 | 894-2B | ప్రభుత్వ నంజ | 0.34 | 0.05 | మద్దాల సుభద్రమ్మ (భర్త) సన్యాసి | 894-2A | 893 | 894-2A | 894-1B | పశువుల గ్రాసము |
| 43 | 894-3A | ప్రభుత్వ నంజ | 0.19 | 0.15 | మద్దాల వెంకట అప్పారావు (లేటు మహాలక్ష్మి నాయుడు) (ఎ.0.10సెంట్లు)<br>మద్దాల సత్యనారాయణ (లేటు అప్పలనాయుడు) (ఎ.0.05 సెంట్లు) | 894-1B | 894-4A, 4B | 894-4A | General Market Ward, 1712 | కొబ్బరి చెట్లు -9, కొబ్బరి మొక్కలు -7<br>కొబ్బరి చెట్లు -9, కొబ్బరి మొక్కలు -7 |
| 44 | 894-4A | ప్రభుత్వ నంజ | 0.54 | 0.22 | మద్దాల సుభద్రమ్మ (భర్త) సన్యాసి | 894-1B | 894-5, 4B | 893, 894-5, 6A | 894-3A, 4 | చెరుకు |
| 45 | 894-5 | ప్రభుత్వ నంజ | 0.04 | 0.04 | మద్దాల సుభద్రమ్మ (భర్త) సన్యాసి, మద్దాల సత్యనారాయణ, మద్దాల వెంకట అప్పారావు | 894/4A | 894/4A | 894/6A | 894/4A | చెరుకు |
| 46 | 894-6A | ప్రభుత్వ నంజ | 0.34 | 0.17 | మద్దాల వెంకట అప్పారావు (లేటు మహాలక్ష్మి నాయుడు)<br>మద్దాల సత్యనారాయణ (లేటు అప్పలనాయుడు) | 893, 894-4A | 894-6B | 894-11 | 894-5, 4A | కొబ్బరి చెట్లు -18, వేప -1, అరటి<br>కొబ్బరి చెట్లు -18, వేప -1, అరటి |
| 47 | 894-9A1 | ప్రభుత్వ నంజ | 0.22 | 0.01 | కర్రి అచ్చియ్య నాయుడు | 894-12 | 894-9A2 | 894-13 | 894-9A2 | కొబ్బరి చెట్లు -2 |
| 48 | 894-11 | ప్రభుత్వ నంజ | 0.13 | 0.13 | కర్రి అచ్చియ్య నాయుడు | 893 | 894-10 | 894-12 | 894-6A | కొబ్బరి చెట్లు -16, మామిడి -1 |
| 49 | 894-12 | ప్రభుత్వ నంజ | 0.13 | 0.13 | కాండ్రేగుల నూక వెంకట సత్యనారాయణ (కాండ్రేగుల) | 893 | 894-9A1 | 894-13 | 894-11 | కొబ్బరి చెట్లు -16, సీతాఫలం -2, వేప-1, మామిడి -1 |
| 50 | 894-13 | ప్రభుత్వ నంజ | 0.43 | 0.43 | కాండ్రేగుల నూక వెంకట సత్యనారాయణ (కాండ్రేగుల) | 892, 893 | 894-14 | 892 | 894-12, 9A1 | కొబ్బరి చెట్లు -40, సీతాఫలం -1, వేప-1, మామిడి -1, తాడి -28, నుయ్యి -1, అరటితోట |
| మొత్తం | | | 38.97 | 15.70 | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గాని చేయవలెను.

ప్రదేశము : రాజమహేంద్రవరం
తేది : -01-2025.

సం/- **శ్రీమతి S. సరళ వందనం,** స్పెషల్ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం



# అన్ని రంగాలకూ ప్రాధాన్యం




## రేపే నిర్మలమ్మ బడ్జెట్

## వేతన జీవుల ఆశలు నెరవేరేనా?

**కొత్త సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహుర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ కోసం ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్లు, ఆర్థిక సవాళ్ల మధ్య బడ్జెట్ పన్ను మినహాయింపును తెస్తుందని చాలామంది ఆశిస్తున్నారు. టెక్నాలజీ, హెల్త్కేర్, ఇన్సూరెన్స్, ఫైనాన్స్ రంగాల్లో ఆర్థిక వృద్ధి, ఉద్యోగ కల్పనకు సంబంధించిన ప్రకటనలు ఉంటాయని భావిస్తున్నారు. ఫిబ్రవరి 1 సమీపిస్తున్న నేపథ్యంలో, 2025 బడ్జెట్పై నెలకొన్న అంచనాలు పరిశీలిద్దాం.**

మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈసారి పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీఠ వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




. దేశ ప్రగతి, ప్రజల సంక్షేమాన్ని లెక్కలోకి తీసుకుని బడ్జెట్ లో రాయితీలు, మినహాయింపులు ఇస్తారు. ప్రస్తుతం నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటికి అనుగుణంగా వేతనాలు లేవు. దీంతో జీతంలో ఎక్కువ భాగంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను చెల్లించే వేతన జీవులందరూ పన్ను మినహాయింపు కోసం ఎదురు చూస్తున్నారు. సాధారణంగా బడ్జెట్ ప్రక్రియలో ఖరారు చేసిన చివరి అంశాలలో ఆదాయపు పన్ను రేట్లు ఉంటాయి. చాలా మంది ఆర్థిక వేత్తలు, నిపుణులు ఆదాయపు పన్ను మినహాయింపు పెంపు పైనే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మధ్య తరగతిపై భారాన్ని తగ్గించడానికి పన్ను రేట్లను పునర్నిర్మించాలని వాదించారు. గతేడాది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీతం పొందే వ్యక్తుల కోసం స్టాండర్డ్ డిడక్షన్ ను రూ.75 వేలకు పెంచారు. అలాగే పన్ను శ్లాబ్ లను కూడా సవరించారు. ఈ మార్పుల వల్ల పన్ను చెల్లింపుదారులకు రూ.17,500 నికర లాభం వస్తుందని తెలిపారు.

**మధ్యతరగతికి పన్ను రాయితీ పెంపు :** ప్రస్తుతం రూ.7 లక్షల వరకు సంపాదిస్తున్న వ్యక్తులు పూర్తి పన్ను రాయితీని పొందుతున్నారు. తాజా బడ్జెట్లో ఈ లిమిట్ను రూ.9 లక్షలకు పెంచుతారని చాలా మంది నిపుణులు ఆశిస్తున్నారు. రూ.15 లక్షల నుంచి రూ.18 లక్షల మధ్య ఆదాయం ఉన్నవారికి తక్కువ పన్ను రేట్లను ప్రవేశపెట్టాలనే డిమాండ్లు ఉన్నాయి.

కొత్త పన్ను విధానంలో రేట్లను మెరుగుపర్చడంతో పాటు ఆరోగ్య బీమా, పెన్షన్ కాంట్రిబ్యూషన్ వంటి ఖర్చులకు రాయితీలు పెంచే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఎస్ బీఐ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం రూ.50 వేల వరకూ ఆరోగ్య బీమా మినహాయింపులు, రూ.75 వేల నుంచి రూ.1 లక్ష వరకూ నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్ పీఎస్) విరాళాలు ఉన్నాయని సూచించారు.

**పన్ను మినహాయింపు :** ప్రస్తుతం రూ.3 లక్షల వరకు సంపాదిస్తున్న వ్యక్తులకు కొత్త పన్ను విధానంలో ట్యాక్స్ ఎగ్జమ్షన్ కల్పించారు. ఈ లిమిట్ను రూ.5 లక్షలకు పెంచుతారని అంచనా. దీంతో ప్రజల వద్ద డిస్పోజబుల్ ఇన్కమ్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. బేసిక్ ఎగ్జమ్షన్ లిమిట్ను రూ.3 లక్షలకు మించి పెంచవచ్చని ఇన్ఫోమెరిక్స్ రేటింగ్స్ చీఫ్ ఎకనామిస్ట్ డాక్టర్ మనోరంజన్ శర్మ 'టైమ్స్నౌన్యూస్'తో చెప్పారు

**హెూమ్ లోన్ ఇంట్రెస్ట్ డిడక్షన్ :** ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 24(బి) ప్రకారం, పన్ను చెల్లింపుదారులు ప్రస్తుతం హౌసింగ్ లోన్ వడ్డీపై గరిష్టంగా రూ.2 లక్షల వరకు డిడక్షన్ పొందవచ్చు. ఈ లిమిట్ను రూ.3 లక్షలకు పెంచుతారని లేదా సింగిల్ ప్రాపర్టీ వడ్డీ చెల్లింపులకు ఫుల్ డిడక్షన్ అందిస్తారని అంచనా. హయ్యర్ డిడక్షన్స్ కారణంగా ఇళ్లకు కేటాయించే ఖర్చులు తగ్గుతాయని, అలాగే పన్ను చెల్లింపుదారులకు డబ్బు ఆదా అవుతుందని దీవాన్ పీఎన్ చోప్రా కో మేనేజింగ్ పార్టనర్ ధృవే చోప్రా తెలిపారు.

**క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్లో మార్పులు :** ఈక్విటీపై లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కి సవరణలు ఉంటాయని భావిస్తున్నారు. పెట్టుబడిదారులు రాబడిని పెంచుకోవడానికి సహాయపడేందుకు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ లిమిట్ను రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ పెంచుతారని ఆశిస్తున్నారు.

**హయ్యర్ స్టాండర్డ్ డిడక్షన్ :** స్టాండర్డ్ డిడక్షన్ను ప్రస్తుత స్థాయి నుంచి రూ.1 లక్షకు పెంచే అవకాశం ఉంది. ఇది అమలు అయితే, ఉద్యోగులకు అదనపు ఆర్థిక ఉపశమనం లభిస్తుంది.

**నేషనల్ పెన్షన్ స్కీమ్ పెట్టుబడులపై ట్యాక్స్ ఫ్రీ లిమిట్ :** నేషనల్ పెన్షన్ స్కీమ్ కింద ప్రస్తుతం రూ.50,000 రిటర్న్ను ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఎక్కువ మంది వ్యక్తులను పదవీ విరమణ కోసం పొదుపు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఈ లిమిట్ను పెంచవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలానే విత్డ్రా రూల్స్ మరింత ఫ్లెక్సిబుల్గా మారుస్తారని ఆశిస్తున్నారు.

**కీలక రంగాలకు ప్రోత్సాహకాలు :** ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధనం, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడుల కోసం ప్రభుత్వం పన్ను ప్రయోజనాలను ప్రవేశపెట్టవచ్చని ఊహాగానాలు ఉన్నాయి.

**చిన్న వ్యాపారాలకు మద్దతు :** చిన్న వ్యాపారాలు, వృత్తి నిపుణులకు సెక్షన్ 44 ఏడి , 44ఏడిఏ కింద ప్రిజమ్టివ్ ట్యాక్స్ లిమిట్ పెంచుతారని ఆశిస్తున్నారు. ఇది ట్యాక్స్ ఫైలింగ్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ని ఇంప్రూవ్ చేస్తుంది. వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్కమ్ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్న్యూస్లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఆదాయం కూడా పెద్దగా పెరగడం లేదు. ప్రజల్లో ఉన్న ఈ అసంతృప్తిని చల్లార్చేందుకు, మార్కెట్లో డిమాండ్ను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తులు చేస్తున్నట్లు గట్టిగానే ప్రచారం జరుగుతోంది. అయితే ఫిబ్రవరి ఒకటి విడుదల ఎలా ఉంటుం దన్నది ఇప్పుడు అసలు పాయింట్..!

**– సత్య ఎం వి ఎస్, హైదరాబాద్**



## వ్యవసాయానికి పెద్దపీట?



ఈ సారి బడ్జెట్లో వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తారన్న చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రైతుల నుంచి కొన్ని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎస్పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్లో తీపికబురు చెబుతుందన్న ఆశతో రైతాంగం ఉంది. ఈసారి కేంద్రబడ్జెట్ రైతుసంక్షేమంగా ఉండొచ్చని విశ్లేషణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంది రైతాంగం. అన్నదాత ఆదాయాన్ని పెంచడంతో పాటు అనేక కీలకాంశాలు బడ్జెట్లో ఉండబోతున్నాయని తెలుస్తోంది.

భారతదేశ జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇది %+ఞా%కి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది.

మరోవైపు దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంపీ కనీస మద్దతు ధరకోసం పంజాబ్, హర్యానా సరహిద్దుల్లో వేలాదిమంది రైతులు నిత్యం నిరసనలు జరుపుతున్న పరిస్థితి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. బడ్జెట్ నేపద్యంలో అందరి దృష్టి ఇప్పుడు %మీస్రా%పైనే ఉంది. అలాగే రానున్న బడ్జెట్పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని%ొ% కేంద్ర బడ్జెట్లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు.

అయితే రైతు డిమాండ్లపై కేంద్రం ఇప్పటికే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితికి సంబంధించికూడా గుడ్న్యూస్ కేంద్రం చెప్పనుందని టాక్. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించే రుణ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అవకాశం ఉంది., రైతులకు ఆపన్న హస్తంగా ఉంటోంది కిసాన్ క్రెడిట్ కార్డ్ . ఈ కార్డు ద్వారా రైతులకు రుణాన్ని పలు దఫాలుగా ఇస్తారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. అయితే రాబోయే బడ్జెట్ లో ఈ లిమిట్ ను మరో 2 లక్షలు పెంచి మొత్తం 5 లక్షలుగా నిర్ణయించే ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఇది రైతులకు చాలా ఉపయోగపడనుంది. మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయపడుతుంది. దీని ద్వారా గ్రామాల ఆర్థిక వ్యవస్థలోనూ అభివృద్ధి పెరుగుతుంది.

వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కంటే 15 శాతం అధికంగా రూ.1.75 లక్షల కోట్లు కేటాయించవచ్చని అంచనా. దేశంలో వ్యవసాయోత్పత్తుల సరఫరాను పెంచడంతో పాటు ఎగుమతులపై ఎక్కువ ప్రాధాన్యతను బడ్జెట్ లో ఆలోచించవచ్చు. 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను 50 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.



## సిరాజ్ తరహాలోనే డీఎస్పీగా మరో టీమిండియా క్రికెటర్..!

భారత మహిళా క్రికెట్ జట్టు ఆల్ రౌండర్ దీప్తి శర్మ తన చిన్ననాటి కలను సాకారం చేసుకుంది. ఉత్తర ప్రదేశ్ పోలీసులు దీప్తి శర్మని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ( డీఎస్పీ ) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగ్రా కి చెందిన దీప్తి శర్మ ఈ ప్రతిష్టాత్మక నియామకాన్ని అందుకున్నారు. అలాగే ఆమెకు మూడు కోట్ల నగదు రివార్డుని కూడా అందజేశారు. ఈ మేరకు ఆ రాష్ట్ర డిజిపి ప్రశాంత్ శర్మ.. దీప్తి శర్మ ను సత్కరించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ పోస్టుతో తన చిన్ననాటి కల నెరవేరిందని సోషల్ మీడియా వేదికగా తెలిపింది దీప్తి శర్మ. తన కళ నెరవేరడంలో తన కుటుంబం యొక్క మద్దతు ఎంతగానో ఉందని పేర్కొంది. ఇక ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మహిళల వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్ 2024 జట్టులో.. గతేడాది అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న భారత మహిళా జట్టు స్పిన్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ టీమ్ లో స్థానం సంపాదించుకున్న విషయం తెలిసిందే. 2024లో 13 వన్డేలు ఆడిన దీప్తి శర్మ.. 186 పరుగులు చేయడంతో పాటు 24 వికెట్లు పడగొట్టి ఈ జట్టులో చోటు సంపాదించింది.

# ఛాంపియన్స్ ట్రోఫీ
# ప్రారంభ వేడుకల షెడ్యూల్

- పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుండటంతో ఇప్పుడందరి దృష్టి దీనిపైనే
- దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ




ఐసీసీ మెగా టోర్నీ ఛాంపియన్స్ ట్రోఫీ కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే, స్టేడియాల ఆధునికీకరణ పనులు ఇంకా పూర్తి కాలేదని తెలుస్తోంది. ఈ క్రమంలో ట్రోఫీ ప్రారంభ వేడుకలకు సంబంధించి షెడ్యూల్ను పీసీబీ అప్రూవ్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఫిబ్రవరి 16న లాహోర్ వేదికగా ప్రారంభ వేడుకలు జరగనున్నాయి. అంతర్జాతీయంగా ఉన్న క్రికెట్ బోర్డుల ప్రతినిధులు, సెలబ్రిటీలు, క్రికెట్ దిగ్గజాలు, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించనుంది. ప్రారంభ వేడుకల్లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ పాల్గొనడంపై ఇంకా క్లారిటీ రాలేదు. ఐసీసీ, పీసీబీ అధికారిక వర్గాలు కూడా ఇంకా ఏమీ ధ్రువీకరించలేదు. ఫిబ్రవరి 16న ఎనిమిది జట్ల కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్లు, ఫొటో షూట్లు ఉండనున్నాయి. తొలి మ్యాచ్ పాకిస్థాన్ – న్యూజిలాండ్ జట్ల మధ్య కరాచీ వేదికగా జరగనుంది. భారత్ మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఒకవేళ టీమ్ఇండియా ఫైనల్కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్ కూడా దుబాయ్లోనే నిర్వహించేందుకు ఇప్పటికే ఐసీసీ నిర్ణయం తీసుకుంది. ఐసీసీ విధించిన డెడ్లైన్లోగా స్టేడియాల ఆధునికీకరణ పనులను పూర్తి చేసేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రయత్నిస్తోంది.

ఫిబ్రవరి 7న ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేతుల మీదుగా గడాఫీ మైదానం ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 11న కరాచీలోని నేషనల్ స్టేడియం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాక్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి హాజరుకానున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎనిమిది జట్లు తలపడనున్నాయి. ఇప్పటికే ఏడు దేశాలు తమ స్క్వాడ్లను ప్రకటించాయి. ఆతిథ్య పాకిస్థాన్ మినహా.. భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, అఫ్గానిస్థాన్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తమ జట్లను వెల్లడించాయి. ఐసీసీ ఇచ్చిన గడువు కూడా ఇప్పటికే దాటిపోయింది. అయినా, పాక్ తమ స్క్వాడ్ను ప్రకటించకపోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. మరోవైపు అఫ్గానిస్థాన్ ప్రత్యేకంగా జెర్సీని కూడా రూపొందించింది.

## టెస్టుల్లో రీఎంట్రీనే నాకు ముఖ్యం: కరుణ్ నాయర్



విజయ్ హజారే ట్రోఫీ లో శతకాలు బాదేశాడు. దాదాపు 390 సగటుతో 779 పరుగులు చేశాడు. అంతకుముందు భారత్ తరఫున టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేశాడు. కానీ, తన ప్లేస్ను మాత్రం నిలబెట్టుకోలేదు. ఇప్పుడు దేశవాళీలో అదరగొట్టినా.. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేకపోయాడు. దానికి కారణమేంటో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ తెలిపిన సంగతి తెలిసిందే. మంచి ఫామ్లో ఉన్నప్పటికీ.. ప్రస్తుతం అతడి బ్యాటింగ్ స్థానం ఖాళీగా లేదని వెల్లడించాడు. కనీసం బ్యాకప్గానైనా తీసుకొంటే బాగుండేదన్న వ్యాఖ్యలూ వినిపించాయి. కానీ, కరుణ్ నాయర్ కు మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీ ఆలోచనే లేదని.. టెస్టుల్లో రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిపాడు.

"విజయ్ హజారే ట్రోఫీ లేదా ఇతర ఏ టోర్నమెంట్లోనైనా నా ప్రదర్శన అత్యుత్తమంగా ఉండాలనే ప్రయత్నిస్తా. అప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ గురించి ఆలోచనే లేదు. అయితే, ఓ మాట చెబుతా. ప్రతిఒక్కరికీ కలలు ఉంటాయి. ఫలానాది సాధించాలని ఎవరైనా అనుకుంటేనే అప్పుడు దాని గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. లక్ష్యం అందుకోవడానికి ఏం చేయాలనే దానిపై దృష్టిపెడతారు. కానీ, ఏం జరుగుతుందనేది ఎప్పుడూ మన మనసులో ఆందోళన ఉండటం సహజం. నేను ఇప్పటికీ భారత్ తరఫున టెస్టు క్రికెట్ మళ్లీ ఆడాలనేదే నా లక్ష్యం. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూల్లో ఇదే మాట చెప్పా. నా మైండ్లో ఇదొక్కటే ఉంది. నన్ను ఛాంపియన్స్ ట్రోఫీకి తీసుకుంటారా? లేదా అనేది ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి, నేనేమీ దాని గురించి బాధ పడలేదు" అని నాయర్ వెల్లడించాడు.

**సచిన్ నుంచి ప్రశంసలు..** "విజయ్ హజారే ట్రోఫీలో నాణ్యమైన ఆటతీరు కనబరిచినందుకు సచిన్ తెందూల్కర్ నుంచి నాకు ప్రశంసలు అందాయి. నా చిన్ననాటి హీరో అభినందిస్తుంటే గొప్ప అనుభూతి. నాకెంతో ప్రత్యేకమైన క్షణాలు అవే. నిజంగా దిగ్గజ క్రికెటర్ నుంచి అలాంటి మాటలు ఆశీర్వచనాలే. కానీ, ముమ్మందూ ఇదే ఆటతీరును ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ప్రతి మ్యాచ్.. ప్రతి ఇన్నింగ్స్ ఇక్కడ కౌంటే. ఇకనుంచి నా దృష్టి అలానే ఉ ంటుంది" అని సీనియర్ క్రికెటర్ తెలిపాడు.

# విరాటా మజాకా..

## స్టేడియం అవతల రెండు కిలోమీటర్ల క్యూ..



కొన్ని సంవత్సరాలుగా విరాట్ కోహ్లీ అనిల్ అక్కడ లేకుండా ఆడుతున్నాడు. గడచిన ఆరు నెలల్లో అతని ప్రదర్శన అత్యంత దారుణంగా ఉంది. పెర్త్ టెస్ట్ మినహా.. మిగతా అన్నింటిలో అతడు ఏమాత్రం ఆకట్టుకోలేదు. దీంతో అతని ఆట తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఒకానొక సందర్భంలో అతడిని జట్టు నుంచి కూడా తొలగించాలని డిమాండ్లు వ్యక్తం అయ్యాయి. కేవలం విరాట్ మాత్రమే కాకుండా, సీనియర్ ఆటగాళ్లు కూడా విఫలం కావడంతో టీమిండియా ఇటీవలి కాలంలో టెస్ట్ క్రికెట్లో దారుణమైన ఓటములను మూటగటుకుంది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ జట్టుతో జరుగుతున్న సిరీస్ లో ఆటగాళ్లు మొత్తం రంజి ఆడాలని బీసీసీఐ సూచించడంతో.. సీనియర్ ఆటగాళ్లు డొమెస్టిక్ క్రికెట్ బాటపట్టారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై జట్టు తరఫున ఆడుతున్నాడు. గిల్ కూడా అదే జట్టు తరఫున బరిలోకి దిగాడు. కింగ్ విరాట్ కోహ్లీ ఢిల్లీ జట్టు తరఫున రంగంలోకి దిగాడు. అయితే గత మ్యాచ్లో మెడ నొప్పి తీవ్రంగా బాధించడంతో అతడు రంగంలోకి దిగలేదు. ఇక గురువారం నుంచి ఆఖరి లీగ్ రంజీ మ్యాచ్ మొదలైంది. దీంతో విరాట్ ఢిల్లీ జట్టు తరుపున రంగంలోకి దిగాడు. దాదాపు 12 సంవత్సరాల గ్యాప్ తర్వాత అతడు డొమెస్టిక్ క్రికెట్లోకి ఎంట్రీ ఇస్తున్నాడు.

ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా అభిమానులకు ఈ మ్యాచ్ చూసే అవకాశం కల్పించడంతో.. భారీగా మైదానానికి తరలివచ్చారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచే వారు ఎదురుచూడడం మొదలుపెట్టారు. కోహ్లీ దారుణమైన ఆట తీరు ప్రదర్శిస్తున్నప్పటికీ.. అభిమానులు తమ ప్రేమను ఏమాత్రం అతడిపై తగ్గించుకోలేదు. ఈ మ్యాచ్ ద్వారా అది నిరూపితమైందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. భారీగా ప్రేక్షకులు రావడంతో అరుణ్ జైట్లీ మైదానం మొత్తం కిక్కిరిసిపోయింది. స్టేడియం బయట క్యూ లైన్ రెండు కిలోమీటర్ల మేర దాటింది. దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి. మరోవైపు అభిమానులు విరాట్ కోహ్లీ అంటూ నినాదాలు చేశారు. వి సపోర్ట్ ఆర్సిబి అంటూ నినందించారు. ఐ లవ్ యు విరాట్ కోహ్లీ అంటూ ఫ్లకార్డ్స్ ప్రదర్శించారు. ఇక ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ రంగంలోకి దిగడంతో.. ముందుగా లైవ్ ఇవ్వడానికి జియో సినిమా అంతగా ఆసక్తి చూపించలేదు. ఎప్పుడైతే కోహ్లీ ఆడుతున్నాడని తెలిసిందో.. అప్పుడే జియో సినిమా లైవ్ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. అయితే కోహ్లీ ఆడుతుండగా.. ఓ అభిమాని మైదానంలోకి దూసుకు వెళ్ళాడు. కోహ్లీ కాళ్ల మీద పడేందుకు ప్రయత్నించాడు. అయితే అతడిని విరాట్ కోహ్లీ వారించాడు. భద్రత సిబ్బంది ఆ వ్యక్తిని బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన మ్యాచ్ కు కొంతసేపు అంతరాయం కలిగించింది. ఆ తర్వాత మ్యాచ్ యధావిధిగా మొదలైంది.

## అరుదైన ఘనత సాధించిన ఉస్మాన్ ఖవాజా

### తొలి ఆస్ట్రేలియా ప్లేయర్ గా రికార్డ్



. గాలే వేదికగా శ్రీలంక జట్టుతో ఆస్ట్రేలియా తొలి టెస్ట్ లో ఆస్ట్రేలియా ఆటగాడు ఉస్మాన్ ఖవాజా 290 బంతుల్లో డబుల్ సెంచరీ చేశాడు. ఖవాజా కెరియర్లో ఇదే తొలి డబుల్ సెంచరీ కావడం గమనార్హం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ కు 147 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ సంవత్సరం చరిత్రలో ఏ ఆస్ట్రేలియా ఆటగాడు కూడా శ్రీలంక గడ్డపై డబ్బులు సెంచరీ సాధించలేదు. కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్లో జస్టిన్ లాంగర్ 166 రన్స్ చేశాడు. ఇప్పటివరకు ఇది హైయెస్ట్ స్కోర్. అయితే అతడి రికార్డును ఖవాజా బ్రేక్ చేశాడు. శ్రీలంక గడ్డపై హైయెస్ట్ రన్స్ చేసిన ఆస్ట్రేలియా ఆటగాళ్ల జాబితాలో ఉస్మాన్ ఖవాజా తొలి స్థానంలో నిలిచాడు. అతడి తర్వాత జస్టిన్ లాంగర్ 166, డామియన్ మార్టిన్ 161, లేహ్ మన్ 153, స్టివ్ స్మిత్ 145 పరుగులతో కొనసాగుతున్నారు.. ఈ మ్యాచ్లో ఉస్మాన్ ఖవాజాకు స్టీవ్ స్మిత్ (141) తోడయ్యాడు. జోష్ ఇంగ్లీస్ కూడా హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో ఆస్ట్రేలియా ఇప్పటివరకు 527 పరుగుల భారీ స్కోరు చేసింది.. ఇక ఈ మ్యాచ్లో స్మిత్ కూడా 35వ సెంచరీ నమోదు చేయడంతో.. పదివేల పరుగుల మైలురాయి అందుకున్న ఆటగాడిగా నిలిచాడు.. ఈ క్రమంలో అనేక రికార్డులను అతడు బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియా తరఫున 35 సెంచరీలు చేసిన రెండవ ఆటగాడిగా నిలిచాడు. స్మిత్ కంటే ముందు రికీ పాంటింగ్ ఈ రికార్డును సొంతం చేసుకున్నాడు. ఇక టెస్ట్ క్రికెట్లో పదివేల పరుగుల మైలవై అందుకున్న నాలుగవ ఆస్ట్రేలియా బ్యాటర్ గా, 15వ అంతర్జాతీయ క్రికెటర్ గా సమితి కొనసాగుతున్నాడు. గడచిన 14 సంవత్సరాలుగా ఆస్ట్రేలియా శ్రీలంక గడ్డపై టెస్ట్ సిరీస్ గెలుచుకోలేదు. అయితే ఈసారి దానికి చెక్ పెట్టాలని ఆస్ట్రేలియా జట్టు భావిస్తోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ చేరుకుంది. భారత జట్టును బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఓడించి ఆస్ట్రేలియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్స్ వెళ్లిపోయింది. అయితే ఇదే ఊపును శ్రీలంకపై కూడా కొనసాగించాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. అయితే ఈ సిరీస్ కు కమిన్స్ దూరమయ్యాడు. స్టీవ్ స్మిత్ జట్టును నడిపిస్తున్నాడు. స్పిన్ బౌలింగ్లో వైవిధ్యాన్ని ప్రదర్శించే శ్రీలంక బౌలర్లు.. సొంత మైదానంపై తేలిపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మరోవైపు ఆస్ట్రేలియా ఆటగాళ్లు స్పిన్ బౌలింగ్ ను ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. ఉపఖండ మైదానాలపై ఏమాత్రం తడబాటు లేకుండా బ్యాటింగ్ చేస్తున్నారు. అందువల్లే ఆ స్థాయిలో భారీ స్కోర్ చేయగలిగారు.

# క్రికెట్ కెరియర్‌లో వృద్ధిమాన్ సాహాచివరి మ్యాచ్

**అత్యుత్తమ వికెట్ కీపర్ల లో ఒక్కడి గా వృద్ధిమాన్ సాహా గుర్తింపు.**

**గత ఏడాది నవంబర్ లో అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్.**

**ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్ లో బెంగాల్ జట్టు తరపున చివరి మ్యాచ్.**




భారతదేశ అత్యుత్తమ వికెట్ కీపర్లలో ఒకడైన వృద్ధిమాన్ సాహా తన ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్కు వీడ్కోలు పలకబోతున్నాడు. రంజీ ట్రోఫీ 2024–25 ఏడో రౌండ్ తర్వాత సాహా ఆటకు గుడ్బై చెప్పనున్నాడు. గత ఏడాది నవంబర్లో అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించిన సాహా, అప్పట్లోనే ఈ రంజీ సీజన్ తన చివరిది అని తెలిపాడు. బెంగాల్ జట్టు ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్లో సాలిడ్ ప్రదర్శన చేయలేకపోయింది. 6 మ్యాచ్లో కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే గెలవగలిగింది. దీంతో క్వార్టర్ ఫైనల్స్కు చేరుకునే అవకాశాలు లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో సాహా తన చివరి మ్యాచ్ను ఏడో రౌండ్లో ఆడనున్నాడు. ఇక సాహా ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్ లో 141 మ్యాచ్లలో 209 ఇన్నింగ్స్లో బ్యాటింగ్ చేసి 41.68 సగటుతో 7169 పరుగులు సాధించాడు. ఇందులో 14 శతకాలు, 44 అర్ధశతకాలు ఉన్నాయి. రంజీలో అతని అత్యధిక స్కోరు 203 పరుగులు నాటౌట్. ఇక సాహా అంతర్జాతీయ క్రికెట్లో భారీగా రాణించలేకపోయినా వికెట్ కీపింగ్లో మాత్రం అత్యుత్తమంగా నిలిచాడు. మొత్తం 40 టెస్ట్ మ్యాచ్లు ఆడిన ఆయన 56 ఇన్నింగ్స్లో 1353 పరుగులు చేసాడు. ఇందులో 3 శతకాలు, 9 అర్ధశతకాలు ఉన్నాయి. ఒకే టెస్ట్లో 10 క్యాచ్లు తీసిన తొలి భారత వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా. సాహా తన ఫస్ట్ క్లాస్ కెరీర్కు ముగింపు పలుకుతున్నప్పటికీ, భారత క్రికెట్లో వికెట్ కీపింగ్ నైపుణ్యాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆటగాడిగా గుర్తుండిపోతాడు.

# ధీనిధికి మూడు స్వర్ణాలు



హల్ద్వాని: జాతీయ క్రీడల్లో 14 ఏళ్ల పారిస్ ఒలింపిక్ స్విమ్మర్ ధీనిధి దేశింగు మూడు స్వర్ణాలతో ప్రకంపనలు సృష్టించింది. మరో పారిస్ ఒలింపియన్ శ్రీహరి నటరాజ్ కూడా రెండు పసిడి పతకాలు సొంతం చేసుకొన్నాడు. కర్ణాటకకు చెందిన ధీనిధి మహిళల 200 మీటర్ల ఫ్రీ స్టయిల్ రేస్‌లో 2 నిమిషాల 3.24 సెకన్ల గేమ్స్ రికార్డు టైమింగ్‌తో స్వర్ణం నెగ్గింది. 2022లో జాతీయ క్రీడల్లో హషికా రామచంద్ర నెలకొల్పిన (2 నిమిషాల 7.08 సెకన్ల) రికార్డును ధీనిధి బద్దలుకొట్టింది. 100 మీ. బటర్‌ఫ్లై ఈవెంట్‌లో మరో పసిడిని దక్కించుకొన్న దేశింగు.. 4100 మీ ఫ్రీ స్టయిల్ రిలే జట్టు స్వర్ణం నెగ్గడంలోనూ కీలకపాత్ర పోషించింది. 200 మీ.ఫ్రీ స్టయిల్‌లో శ్రీహరి తొలి స్వర్ణంతో మెరిశాడు. ఆ తర్వాత 4100 మీ. ఫ్రీ స్టయిల్ రిలేలో అనీష్, ఆకాశ్‌మణి, చినాతన్‌తో కలసి శ్రీహరి రెండో పసిడి నెగ్గాడు.



సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
శుక్రవారం
31 జనవరి 2025


సూర్య సినిమా

# టాలీవుడ్ బాట పట్టిన బాలీవుడ్ భామలు


బడ్లు ఓడలు అవుతాయి... ఓడలు బడ్లు అవుతాయి అంటే ఇదే.... ఒకప్పుడు తెలుగు సినిమాల్లో బాలీవుడ్ హీరోయిన్ నటించింది అంటే వామ్మో అది ఎంత పెద్ద విషయం అంటే.... ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. చాలా మంది పెద్ద దర్శకులు, స్టార్ హీరోల సినిమాల కోసం బాలీవుడ్ హీరోయిన్స్‌ను సంప్రదించిన సమయంలో నో అనే సమాధానం వచ్చేది. ఎందుకంటే వాళ్ళకు ఉండే క్రేజే అలాంటిది మరి. ఎక్కువగా దర్శకులు బాంబే నుంచి హీరోయిన్‌ని పిలిపించాం హై రెమ్యూనరేషన్‌కి అని అనేవారు. అది కూడా చాలా గొప్పగా ఫీలవుతూ చెప్పేవారు. మరి అలాంటిది ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఒకప్పుడు తెలుగు సినిమాల్లో బాలీవుడ్ హీరోయిన్ నటించింది అంటే చాలా పెద్ద విషయం. అసలు టాలీవుడ్ దర్శకులు వెళ్ళి తెలుగు సినిమా కోసం డేట్లు అడిగితే కాల్ షీట్స్ దొరకడం చాలా కష్టమయిపోయేది. కొంతమంది అయితే ఏకంగా నో అనే చెప్పేసేవారు. ఇకపోతే  కొద్ది మంది హీరోయిన్స్ మాత్రం భారీ పారితోషికంకు ఒప్పుకునే వారు. హిందీలో వారు తీసుకునే పారితోషికం కంటే ఎక్కువ తీసుకుని తెలుగులో నటించడానికి ఒప్పుకునేవారు. అలా ఒప్పుకుని నటించిన  బాలీవుడ్ హీరోయిన్స్ కూడా చాలా మంది ఉన్నారని చెప్పవచ్చు. దాంతో చాలా మంది తెలుగు అమ్మాయిలు కూడా నొచ్చుకునేవారని చెప్పాలి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తెలుగు సినిమా మార్కెట్ భారీగా పెరిగింది. తెలుగు సినిమాలు హిందీ సినిమాలను మించి వసూళ్లు సాధించడం మాత్రమే కాకుండా ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకుంటున్నాయి.  దీంతో బాలీవుడ్ భామలు టాలీవుడ్ బాట పట్టారు.

బాహుబలి తర్వాత తెలుగు సినిమా ఇండస్ట్రీ స్థాయి బాలీవుడ్‌ని మించిందనే చెప్పాలి. కరోనా తర్వాత బాలీవుడ్ ఒక్క హిట్ కోసం నానా తంటాలు పడుతూ ఉంటే టాలీవుడ్‌లో మాత్రం వరుసగా వందల కోట్ల వసూళ్ళు, వేల కోట్ల వసూళ్లు నమోదు అవుతున్నాయి. ఇటీవల వచ్చిన పుష్ప 2 సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.2000 కోట్ల వసూళ్లు సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో మరోసారి తెలుగు సినిమా స్థాయి ఏంటో, సత్తా ఏంటో బాలీవుడ్ ముద్దుగుమ్మలకు అర్థం అయ్యి ఉంటుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ముఖ్యంగా పెద్ద దర్శకులు అడిగితే కాదు అనకుండా నటించేందు రెడీ అవుతున్నారు.  ప్రభాస్‌కి జోడీగా సాహెూ సినిమాలో శ్రద్దా కపూర్ హీరోయిన్‌గా నటించి టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్ అయిన కియారా అద్వానీ తెలుగులో పలు సినిమాల్లో నటించింది. లైగర్ సినిమాలో విజయ్ దేవరకొండకు జోడీగా అనన్య పాండే నటించింది. మొన్నటి వరకు బాలీవుడ్‌లోనే సినిమాలు చేస్తానన్న జాన్వీ కపూర్ ఇప్పుడు వరుసగా టాలీవుడ్‌లో సినిమాలు చేస్తుంది. దేవర సినిమాతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాన్వీ కపూర్ మరో వైపు రామ్ చరణ్‌కి జోడీగా బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా నటిస్తున్న విషయం తెల్సిందే. జాన్వీ కపూర్ తెలుగులో మరికొన్ని సినిమాల్లోనూ నటించే అవకాశాలు ఉన్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా ఇటీవల ప్రారంభం అయిన సినిమాలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె మహేష్ బాబుతో కలిసి షూటింగ్‌లో జాయిన్ అయ్యింది. దీంతో బాలీవుడ్ భామలు టాలీవుడ్ బాట పట్టారు.






అంతకు ముందు ఆర్ఆర్ఆర్ సినిమాతో ఆలియా భట్ తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్‌తో పాటు ఇతర భాషల హీరోయిన్స్ సైతం తెలుగు సినిమా ఆఫర్ వస్తే కాదు అనకుండా నటించేందుకు ఓకే చెబుతున్నారు. టాలీవుడ్ స్థాయి పెరగడం వల్ల ఇతర భాషల హీరోయిన్స్ ఇటు వైపు పరుగులు పెడుతున్నారు. హిందీలో నటించేందుకే ఆసక్తి చూపించని ప్రియాంక చోప్రా తెలుగు సినిమాలో మహేష్ బాబుకు జోడీగా నటించేందుకు ఓకే చెప్పిందంటే టాలీవుడ్ స్థాయి ఏ రేంజ్‌లో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌ని దున్నేసిన ప్రియాంక ఇప్పుడు టాలీవుడ్ వైపు చూడడం కూడా అందరికీ చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక రెమ్యూనరేషన్ అంటారా అది భారీగానే ఉంటుందనుకోండి. ఎక్కువశాతం వెంకటేష్, బాలకృష్ణ బాలీవుడ్ హీరోయిన్స్‌తో నటిం,చేవారు. రవీనాటాండన్, ట్వింకిల్‌ఖన్నా, పూజాభాత్రా, ప్రీతీజింటా, మాధురీదీక్షిత్, టబు ఇలా తదితర హీరోయిన్లతో మన టాలీవుడ్ టాప్ హీరోలు నటించారు. ఇకపోతే ఇదిలా ఉంటే నాగార్జున అంటే మాత్రం టాలీవుడ్ హీరోన్లకే ఓ విధమైన క్రేజ్ ఉండేది. నాగార్జునతో నటించాలని అప్పట్లో చాలా మంది హీరోయిన్లు ఆశపడేవారనే టాక్ ఒకటి ఇండస్ట్రీలో వినిపించేది.



# 'అగత్యా' హారర్ థ్రిల్లర్

కోలీవుడ్ నటుడు జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా నటిస్తున్న తాజా చిత్రం 'అగత్యా'. వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై ఐసరి గణేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ గీత రచయిత పా.విజయ్ కథ, దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో పాటు మంచి థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన సెకెండ్ సాంగ్ బాగా ఆకట్టుకుంది. 'నేలమ్మ తల్లి' అంటూ సాగే ఈ పాట అర్జున్‌ను హైలెట్ చేస్తూ ఉంది. జీవా నటించిన గత చిత్రం బ్లాక్ కూడా మంచి విజయం అందుకుంది. ఇప్పుడు అగత్యాతో తమిళం, తెలుగు, హిందీ ప్రేక్షకులను పలకరించేందుకు రెడీ అవుతున్నారు. ఈ సినిమా అద్భుతమైన సీజీ వర్క్‌తో భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది.  ఇందులో మన సంస్కృతి, మానవ అనుబంధాలను దర్శకుడు బలంగా స్పృశిస్తున్నారు. మార్వెల్ చిత్రాల తరహాలో ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేందుకు చిత్ర యూనిట్ కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో వీఎఫ్ఎక్స్ వర్క్ కోసం మరికొంత సమయం కేటాయించాలని భావించిన మేకర్స్.. సినిమా విడుదలను జనవరి 31 నుంచి ఫిబ్రవరి 28కి పోస్ట్ పోన్ చేసినట్లు అధికారికంగా ప్రకటించారు.

# మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్న "కిల్లర్"



"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ మరో సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ "కిల్లర్" సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్ పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి నిర్మిస్తున్నారు."కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మూడో షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం 50 శాతం షూటింగ్ కంప్లీట్ అయింది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం పాల్గొని, కీలకమైన యాక్షన్, రొమాంటిక్, థ్రిల్లింగ్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమా లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలను అద్భుతంగా మిళితం చేస్తూ, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. సరికొత్త సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ గా "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమా మెమొరబుల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వనుంది. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ కోసం టీమ్ త్వరలో రెడీ అవుతోంది. "కిల్లర్" కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# మహేష్  జక్కన్న అడ్వెంచర్ థ్రిల్లర్‌లో మరో బీటౌన్ స్టార్

దర్శక ధీరుడు రాజమౌళి నెక్స్ట్ మూవీ %యూవీదీ%29 చిత్రం గురించి తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ వార్త వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో మహేష్ బాబుతో ప్రియాంక చోప్రా రొమాన్స్ చేయనుందని ఇప్పటికే కన్ఫామ్ అయింది. ఇప్పుడు ఈ సినిమా నుంచి స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ ని తప్పించి, ఆయన స్థానంలో బాలీవుడ్ స్టార్ ను ఎంపిక చేసినట్లు సమాచారం.

పృథ్వీరాజ్ ప్లేస్ ను రీప్లేస్ చేసిన హీరో

సూపర్ స్టార్ మహేష్ బాబు %-% రాజమౌళి కాంబోలో రాబోతున్న భారీ అడ్వెంచర్ థ్రిల్లర్ %యూవీదీ%29 గురించి రోజుకో వార్త వైరల్ అవుతోంది. సమాచారం ప్రకారం ప్రియాంక చోప్రాతో పాటుమరో బాలీవుడ్ స్టార్ భాగం కాబోతున్నారని అన్నారు. ముందుగా ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ ను అనుకున్నారు. కానీ ఆయన సినిమా నుంచి తపుకోవడంతో, పృథ్వీరాజ్ స్థానంలో మరో బాలీవుడ్ నటుడిని మేకర్స్ తీసుకున్నారని అంటున్నారు.  మీడియా కథనాల ప్రకారం, జాన్ అబ్రహం %యూవీదీ%29  సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రను రీప్లేస్ చేయబోతున్నారు.

ఇప్పటికే ప్రియాంక చోప్రా హైదరాబాద్ చేరుకుని, %యూవీదీ%29  వర్క్ షాప్స్ లో పాలు పంచుకుంటోంది. అలాగే జాన్ అబ్రహం కూడా హైదరాబాద్ కు వచ్చారని, ఆయనకు టెస్ట్ లుక్ కు సంబంధించిన పనులు జరుగుతున్నాయని సమాచారం. ప్రియాంక చోప్రాతో జాన్ అబ్రహం కీలక సన్నివేశాల్లో నటించనున్నారని,  వీటిని హైదరాబాద్‌లోనే చిత్రీకరిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రియాంక, మహేష్ బాబు షూటింగ్ ప్రారంభించారు. జాన్ త్వరలో వారితో జాయిన్ అయ్యే అవకాశం ఉంది.

ఇదిలా ఉండగా %యూవీదీ%29 మూవీని రెండు భాగాలుగా రిలీజ్ చేయబోతున్నారని టాక్ నడుస్తోంది. 2026 నాటికి ఈ మూవీ షూటింగ్ పూర్తి కానుండగా, ఈ రెండు సినిమాలు వరుసగా 2027, 2028 ఏడాదిలలో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

**పృథ్వీరాజ్ సుకుమారన్ బిజీ**

పృథ్వీరాజ్ సుకుమారన్ ఓ వైపు హీరోగా నటిస్తూనే మరోవైపు దర్శకుడిగా మెగా ఫోన్ పడుతున్నారు. అయితే జక్కన్న సినిమాలో నటించాలంటే బల్క్ డేట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అది సాధ్యం కాకపోవడంతో పృథ్వీరాజ్ సినిమాలో నుంచి తప్పుకున్నాడని సమాచారం. మరోవైపు జాన్ తన చిత్రం 'ది డిప్లొమాట్' విడుదల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. ఈ చిత్రం పాకిస్తాన్‌లో చిక్కుకున్న భారతీయ అమ్మాయిని బలవంతంగా వివాహం చేసుకువడానికి చేసే ప్రయత్నం అనే స్టోరీ లైన్ ఆధారంగా తెరకెక్కుతోంది. కుముద్ మిశ్రా, షరీబ్ హష్మీ, అశ్వత్‌భట్‌లు నటించిన ఈ చిత్రం మార్చి 7న థియేటర్లలో విడుదల కానుంది.

కాగా ప్రియాంక నటించిన చివరి బాలీవుడ్ చిత్రం 'ది వైట్ టైగర్'. ఈ చిత్రం 2021లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. త్వరలో ప్రియాంక చోప్రా 'సిటాడెల్ సీజన్ 2'లో కనిపించనుంది. అలాగే ఆమె 'జీ లే జరా' అనే సినిమాలో నటించాల్సి ఉంది.





**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**